## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:244 | శనివారం ఏప్రిల్ 4, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


### అప్పుడు వారు నాలుగు

## పెళ్లిళ్లు చేసుకోలేరు:

### సివిల్‌కోడ్‌పై అమిత్‌షా



అస్సాం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాజపా అగ్ర నేత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. గోల్‌పాడా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో కీలక వ్యాఖ్యలు చేశారు. చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోకుండా ఉమ్మడి పౌరస్మృతి ద్వారా అడ్డుకునే వీలు ఉంటుందన్నారు."ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రధాని మోదీ, అస్సాం ముఖ్యమంత్రి రోడ్ మ్యాప్ సిద్ధం చేశారు. మోదీ నాయకత్వంలో ఆదివాసీ మహిళ దేశ ప్రథమ పౌరురాలు అయ్యారు" అని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో యూసీసీని బలవంతంగా రుద్దుతారంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. పేజి 2లో ▶

# పౌరులే దేవుళ్లు

- పాలనా మంత్రం: ప్రభుత్వానికి 'పౌరులే దేవుళ్లు' (నాగరిక్ దేవో భవ) అనేది ప్రధాన సూత్రమని మోదీ స్పష్టం చేశారు.
- సేవల ఆధునికీకరణ: మారుతున్న ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ సేవలను నిరంతరం ఆధునికీకరించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.
- సివిల్ సర్వెంట్ల పాత్ర: దేశవ్యాప్తంగా అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ ఉద్యోగులు (సివిల్ సర్వెంట్లు) ప్రజలనే కేంద్రంగా చేసుకుని సేవలు అందించాలని కోరారు.



పేజి 2లో ▶

దిల్లీ: తమ ప్రభుత్వం 'పౌరులే దేవుళ్లు' (నాగరిక్ దేవో భవ) అనే ప్రధానమైన పాలనా మంత్రంతో పని చేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా భారత్ దూసుకెళ్తోందని, ఈ తరుణంలో ప్రజలకు అందించే సేవలను ఎప్పటికప్పుడు ఆధునికీకరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ లక్ష్యంతోనే పౌరులే కేంద్రంగా ప్రజా సర్వీసులను తమ సర్కారు విస్తరిస్తోందన్నారు. గురువారం దిల్లీలో 'కర్మయోగి సాధనా వారోత్సవం-2026' ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగించారు. ఉత్తరాది నుంచి దక్షిణాది వరకు యావత్ దేశంలోని అన్ని స్థాయుల సివిల్ సర్వెంట్లు పౌర కేంద్రక ప్రజా సర్వీసులనే అందిస్తున్నారని తెలిపారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి పని సామర్థ్యాన్ని పెంచేందుకు కర్మయోగి సాధనా వారోత్సవం దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజా సర్వీసులను మరింత మెరుగ్గా మార్చడానికి, ప్రజలకు ఉపయోగకరంగా మల్చడానికి నిత్యం తమ ప్రభుత్వం శ్రమిస్తోందని వెల్లడించారు.

### శత్రువుకు చిక్కని

## 'తారాగిరి'..

### నేవీలోకి మరో యుద్ధనౌక




భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. అత్యాధునిక యుద్ధ నౌక 'ఐఎన్‌ఎస్ తారాగిరి' శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమంలో సీడీఎస్ జనరల్ అనిల్ చౌహన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పేజి 2లో ▶

## టెక్స్‌టైల్‌రంగంలో

# తెలంగాణ అగ్రగామి

**ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సిఎం రేవంత్**

తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెళి మా తొలి ప్రాధాన్యం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది.. టెక్స్‌టైల్ మన డిఎన్‌ఎలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుండి వ్యాపారులు హైదరాబాద్ కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు,

2లో ▶



### తవణంపల్లి మండలంలో

## దారుణ ఘటన

**యువకుడిని హత్యచేసి చెరువుల పడేసిన దుండగులు**



చిత్తూరు, చిత్తూరు జిల్లాలోని తవణంపల్లి మండలంలో దారుణ ఘటన వెలుగుచూసింది. మొదలపల్లి గ్రామానికి చెందిన లవ కుమార్ (28) అనే యువకుడిని గుర్తు తెలియని దుండగులు అత్యంత కిరాతకంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని సమీప చెరువులో పడేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికుల సమాచారం ప్రకారం.. లవకుమార్ గత కొంత కాలంగా అమర్ రాజా కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు అతడిని హతమార్చి, మృతదేహాన్ని సమీపంలోని చెరువులో పడేశారు. చెరువులో మృతదేహం తేలడాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పాత కక్షల వల్ల ఈ హత్య జరిగిందా? లేక మరేదైనా కారణం ఉందా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించిన పోలీసులు, నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

### తెలంగాణలో ఏం చేశారని..

### కేరళలో రేవంత్ ప్రచారం: కిషన్‌రెడ్డి



2లో ▶

## టీఆర్ఎస్..

### ఆ పేరు ఇప్పుడు ఎవరైనా వాడుకోవచ్చు: కవిత

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తానని తెలిపారు.



2లో ▶

## వాళ్ల ఓట్లు కావాలి గానీ..

### సంక్షేమం పట్టించుకోరా?: హరీశ్‌రావు



2లో ▶

ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు.

## పల్నాడు ఘటన..

### పల్లాకు వివరణ ఇచ్చిన అరవిందబాబు



2లో..

## తెలంగాణలో రానున్న 3 రోజుల పాటు వర్షాలు



2లో..

## మాచర్ల అత్యాచార ఘటన..

### అదనపు ఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు

- దర్యాప్తు పర్యవేక్షణ: ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న ఉన్నతాధికారులు, అదనపు ఎస్పీ స్థాయి అధికారితో విచారణకు ఆదేశించారు.
- నిందితుడి గుర్తింపు: సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా అనుమానితుడిని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.
- ముమ్మర గాలింపు: నిందితుడిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. క్లూస్ టీమ్ ఘటనాస్థలం నుండి కీలక సాక్ష్యాలను సేకరించింది.



2లో..

## మహిళా సంఘాల లోన్ సమస్యల బాధ్యులపై తక్షణమే చర్య తీసుకోవాలి

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 03**

జిల్లా కలెక్టర్ గారికిరాజన్న సిరిసిల్ల జిల్లామున్సిపల్ కమిషనర్ గారికి ఎం ఈ పి ఎం ఏ ఉన్నత అధికారులకు

సంబంధిత వార్డు అధికారులకువిషయం: సంజీవయ్య నగర్ మహిళా సంఘాల లోన్ సమస్యల పరిష్కారం మరియు బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవలెనని ఫిర్యాదుమహో దయులకుసంజీవయ్య నగర్ ప్రాంతంలో మహిళా సంఘాల ద్వారా తీసుకున్న లోన్ల వ్యవహారం తీవ్ర అవ్యవస్థలకు దారి తీస్తోంది. పేద ప్రజలు, ముఖ్యంగా మహిళలు ఆర్థిక మరియు మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితి కొనసాగడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి కారణమవుతోంది.అందువల్ల, మీరు జిల్లా కలెక్టర్ గారు, మున్సిపల్ కమిషనర్ గారు ఎం ఈ పి ఎం ఏ ఉన్నత అధికారులు మరియు వార్డు స్థాయి అధికారులు కలిసి ఈ సమస్యను తక్షణమే పరిష్కరించవలసిందిగా మనవి చేస్తున్నాము.ప్రత్యేకంగాఅర్హత ఉన్న పేద మహిళా సంఘాలకు వెంటనే లోన్లు మంజూరు చేయాలిపెండింగ్‌లో ఉన్న లోన్లను ఆలస్యం చేయకుండా విడుదల చేయాలిలోన్ ప్రక్రియలో ఉన్న లోపాలను తక్షణమే సరిచేయాలిమహిళలపై జరుగుతున్న మానసిక ఒత్తిడి, వేధింపులను పూర్తిగా నిలిపివేయాలి.

అలాగే,ఈ లోన్ వ్యవస్థలో జరిగిన నిర్లక్ష్యం, అవినీతి, బాధ్యతారాహిత్యం కారణంగా పేద ప్రజలు నష్టపోయిన నేపథ్యంలో, సంబంధిత అధికారులపై వెంటనే విచారణ జరిపించి కఠిన శాస్తి చర్యలు తీసుకోవాలని గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.ఇంకా, ప్రజల చేత ఎన్నుకోబడ్డ 26వ వార్డు కౌన్సిలర్ గారు ఈ సమస్యను అత్యవసరంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి, పేద ప్రజలకు లోన్లు అందేలా చర్యలు తీసుకోవడమే కాకుండా, బాధ్యులపై చర్యలు తీసుకునేలా ఒత్తిడి తీసుకురావాలని మేము స్పష్టంగా కోరుతున్నాము.ఈ సమస్యను నిర్లక్ష్యం చేసిన పక్షంలో, ప్రజల తరఫున మరింత పెద్దస్థాయిలో ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని కూడా తెలియజేస్తున్నాము.కాబట్టి, ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకొని, పేద ప్రజలకు న్యాయం చేయవలసిందిగా మనవి చేస్తున్నాము.

## ట్రాక్టర్ నీ ఢీకొని ఇద్దరు దుర్మరణం

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03**



గుంటూరు కు చెందిన ఇద్దరు స్నేహితులు నిలపాటి సందీప్ కుమార్ (20),సోఫియా(19)మృతి. యడ్లపాడు కు చెందిన నానికిగాయాలు.ఓబులేశుని పల్లె వద్ద ఆగి వున్న ట్రాక్టర్ ను ఢీకొని మృతి. మాచర్ల ఆసుపత్రి కి పోస్ట్ మార్టం కోసం మృత దేహాలను తరలించారు ఎస్సై కేసు కట్టి దర్యాప్తు కొనసాగిస్తామన్నారు

## క్యాథలిక్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో

### ఫాదర్ జనార్దన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు, శోభాయాత్ర



**ఎల్కతుర్తి ఏప్రిల్ 03 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని క్యాథలిక్ చర్చి ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలు నిర్వహించారు. యేసు క్రీస్తు సిలువ వేయబడిన దినాన్ని స్మరించుకుంటూ ఫాదర్ జనార్దన్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి ప్రాంగణం నుంచి సహాయ మాత 14వ స్థలం వరకు వే ఆఫ్ ది క్రాస్ శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సిలువను మోస్తూ ప్రార్థనలు చేస్తూ ముందుకు సాగారు. మార్గమధ్యంలోని ప్రతి స్థలంలో యేసు క్రీస్తు అనుభవించిన బాధలను స్మరించుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సహాయ మాత వద్దకు చేరుకుని సమూహంగా ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయరాజు, సిస్టర్స్ గ్రామ పెద్దలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న మల్లెల, కొమెర, చల్లా

**జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 3;**



గుంటూరు లోని వడ్డెర గూడెం కి చెందిన వల్లెపు బాలాజీ కుమారుడు భువనేశ్వర్ రాజ్ అన్నప్రాసన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారితో కలిసి వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, బీసీ యువజన సంఘం అధ్యక్షుడు చల్లా అనుదీప్ పాల్గొన్నారు.

## వాళ్ల ఓట్లు కావాలి గానీ..

మొదటిపేజీ తరువాయి

నారాయణపేట: ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.వేల కోట్లు ఇచ్చిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ, ప్రస్తుత ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు కూడా ఇవ్వడం లేదని ఆక్షేపించారు. నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని తిమ్మారెడ్డి పల్లిలో ఆయన మీడియాతో మాట్లాడారు. సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఎస్టీల ఓట్లు కావాలిగానీ, వాళ్ల సంక్షేమం పట్టించుకోరా?అని ప్రశ్నించారు. కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేశామని బడాయి మాటలు చెబుతున్నారని విమర్శించారు.

## టీఆర్ఎస్.. ఆ పేరు ఇప్పుడు ఎవరైనా వాడుకోవచ్చు: కవిత

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరు ఫ్రీ అయిందని.. ఇప్పుడు దాన్ని ఎవరైనా వాడుకోవచ్చన్నారు. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని చెప్పారు. తమ పార్టీకి బిహార్ సిద్ధాంతకర్త అంటూ ఎవరూ లేరన్నారు. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని విమర్శించారు.

తలకు మించిన భారంగా ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులు

రాష్ట్రంలో ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు 30 నుంచి 40 శాతం ఫీజులు పెంచడం మధ్య తరగతి తల్లితండ్రులకు తలకు మించిన భారంగా మారుతోందని కవిత అన్నారు. అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని.. అధిక ఫీజుల వసూళ్లను కట్టడి చేయాలని కోరారు.

## తెలంగాణలో ఏం చేశారని.. కేరళలో రేవంత్ ప్రచారం: కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కేరళ ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి భాజపాపై తప్పుడు ఆరోపణలు చేశారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆరు గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిలో ఎన్ని నెరవేర్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఏం చేశారని, కేరళలో రేవంత్‌రెడ్డి ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ చేసిన తరహాలోనే రేవంత్‌రెడ్డి కూడా ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. బీసీలకు మేం అన్యాయం చేశామని అంటున్నారు.. బీసీలకు కాంగ్రెస్ ఏం చేసిందో రేవంత్‌రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసగించింది కాంగ్రెస్ పార్టీయేనని దుయ్యబట్టారు. ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లు కేరళలో గొప్పలు పలుకుతున్న రేవంత్.. భవిష్యత్‌లో తెలంగాణలోనూ అదే తరహా మాటలు చెప్పే ప్రమాదముందని అన్నారు.

## టెక్స్‌టైల్‌రంగంలో తెలంగాణ అగ్రగామి

మొదటిపేజీ తరువాయి

వరంగల్ దుర్రీస్ వంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047' గురించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వివరిస్తూ, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇంకా 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్‌టైల్ రాజధానిగా మార్చడమే మా సంకల్పం అని అన్నారు. అలాగే వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పత్తి నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులకు ఆయన పిలుపునిస్తూ.. 'మీకు విజన్ ఉంటే, మేము మీకు సరైన భాగస్వాములం. మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, వేగవంతమైన అనుమతులతో పాటు ప్రపంచ స్థాయి విధానాలను మా ప్రభుత్వం అందిస్తుంది అంటూ హామీ ఇచ్చారు. డీప్ టెక్, ఫార్మా, ఏరోస్పేస్ వంటి రంగాల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్ ను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. మరోవైపు హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలను ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు. టాలీవుడ్, బాలీవుడ్ మాత్రమే కాక హాలీవుడ్ కూడా హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకుంటున్న తరుణంలో సినిమా రంగానికి అవసరమైన ఫ్యాషన్ ను కూడా తెలంగాణ నుంచే అందించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 'గ్రీన్ టెక్స్‌టైల్ హబ్' లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.

## పిడుగురాళ్ళ పట్టణ మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరస్వామి కి పరామర్శ

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 3;**

ఇటీవల కొంత అస్వస్థతకు గురై ఇబ్బంది పడ్డాడు అన్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించటం జరిగింది. పరామర్శించిన వారిలో వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లెల ఈశ్వర్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు మరియు పిడుగురాళ్ల వడ్డెర కుల బంధువులు ఉన్నారు.





## శత్రువుకు చిక్కని 'తారాగిరి'..

మొదటిపేజీ తరువాయి

స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన ఈ ఫ్రిగేట్ భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌక ను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ,చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ వర్గాలు పేర్కొన్నాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ వార్‌షిప్ ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు.

ఐఎన్ఎస్ తారాగిరి విశేషాలివే..

149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువుండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు.

ఇందులో నిశ్శబ్ద ఫిరంగుల (స్టెల్త్ ఫ్రిగేట్)తో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది. బరాక్-8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది.

## పొరులే దేవుళ్లు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఇటీవల మేఘాలయలో తలెత్తిన ఉద్రిక్తతలను ప్రస్తావించారు. చొరబాటుదారులు అక్కడి ఆదివాసీ మహిళలను వివాహం చేసుకోవడం ద్వారా రాజకీయ పలుకుబడిని సంపాదించడానికి ప్రయత్నించారని, ఇది ఉద్రిక్తతలకు దారితీసిందని ఆయన ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే.. అక్రమ చొరబాట్ల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. "అస్సాంలో మాకు మరో ఐదేళ్ల సమయం ఇవ్వండి. రాష్ట్రానికి చొరబాటుదారుల నుంచి విముక్తి కల్పించేలా చర్యలు తీసుకుంటాం. అస్సాంలో యూసీసీని అమలు చేస్తాం. దాంతో చొరబాటుదారులు నాలుగు పెళ్లిళ్లు చేసుకోలేరు" అని వెల్లడించారు.

## తెలంగాణలో రానున్న 3 రోజుల పాటు వర్షాలు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో రానున్న 3 రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉంది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో వర్షం పడే అవకాశముంది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, జనగామ జిల్లా?ల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## పల్నాడు ఘటన..

### పల్లాకు వివరణ ఇచ్చిన అరవిందబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: పల్నాడు ఎస్పీ కార్యాలయంలో లీగల్ అడ్వైజర్ నియామక ఘటనపై తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌ను కలిసి నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు వివరణ ఇచ్చారు. స్థానిక పరిస్థితుల దృష్ట్యా అలా చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని పల్లా శ్రీనివాస్.. అరవిందబాబుకు తెలిపారు. పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే ఇలాంటి చర్యలను పార్టీ ఉపేక్షించదని సీఎం మాటగా స్పష్టం చేశారు. స్థానిక పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ.. ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడితో మాట్లాడి సమన్వయం చేసుకోవాలే తప్ప ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని సీఎం మాటగా పల్లా తేల్చి చెప్పారు.

## మాచర్ల అత్యాచార ఘటన..

### అదనపు ఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు

మొదటిపేజీ తరువాయి

పల్నాడు: మాచర్ల అత్యాచార ఘటనలో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌లో అనుమానితుడిని గుర్తించారు. ఘటనాస్థలంలో క్లూస్ టీమ్ సాక్ష్యాలు సేకరించింది. నిందితుడిని పట్టుకునేందుకు అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ కేసును అత్యంత కీలకంగా తీసుకున్న పోలీసు ఉన్నతాధికారులు.. అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారితో కేసు విచారణ చేయాలని ఆదేశించారు. గురువారం మాచర్లలో ఒంటరిగా ఉంటున్న మహిళ కాళ్లూచేతులు కట్టేసి, నోట్లో గుడ్డలు కుక్కి అత్యాచారానికి పాల్పడిన దుర్మార్గుడు.. ఆమెపై అత్యంత పాశవికంగా ప్రవర్తించిన సంగతి తెలిసిందే.

**అసలేం జరిగిందంటే..**

సత్తెనపల్లికి చెందిన మహిళ (32) ఉద్యోగ రీత్యా మాచర్లలో ఒంటరిగా ఉంటున్నారు. భర్తకు దూరంగా ఉంటున్న ఆమె తన అక్క కుమారుడిని దత్తత తీసుకున్నారు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా సత్తెనపల్లికి వెళ్లేందుకు సిద్ధమవుతుండగా గుర్తుతెలియని వ్యక్తి తలుపుకొట్టాడు. ఆమె తలుపు తీయగానే ఇంట్లోకి ప్రవేశించిన ఆ అగంతుకుడు.. కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం దుస్తుల్లేకుండా చేసి, కాళ్లూచేతులు కట్టేసి, అమానుషంగా గాయపరిచి పరారయ్యాడు.

## సాండ్ మాఫియా చేతుల్లోకి ఇసుక ఆదాయం

### నిజాలు బయటపెట్టి లెక్కలు చెప్పాలి

### బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్

హైదరాబాద్,:తెలంగాణ రాష్ట్రంలో ఇసుక తవ్వకాల ఆదాయంపై కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేస్తున్న గణాంకాలు పూర్తిగా తప్పుదోవ పట్టించే విధంగా ఉన్నాయని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో ఇసుక తవ్వకాల ద్వారా వచ్చిన ఆదాయం కేవలం 39 కోట్లే అని తెలిపారు. కానీ కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలతో ఇసుక ఆదాయం గణనీయంగా పెరిగిందని అన్నారు. ఒక్క సంవత్సరంలోనే రూ.886 కోట్లకు చేరిందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక ధర టన్నుకు రూ.645 మాత్రమే ఉండేదని.. ప్రజలకు అందుబాటులో ఉండేదని క్రిశాంక్ తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సాండ్ బజార్ పేరుతో ఇసుక ధరను రూ.1600కు పెంచి, అదనంగా రవాణా భారం కూడా ప్రజలపై మోపుతోందన్నారు. సర్వీస్ ఛార్జీలు టన్నుకు కాంగ్రెస్ ప్రభుత్వం ?3 నుంచి ?100కు పెంచబడినప్పటికీ, ఆదాయం మాత్రం పెరగకపోవడం అనుమానాస్పదమని పేర్కొన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుక తవ్వకాలు జరగ్గా, ఇప్పుడు పర్యావరణ నిబంధనలు ఉల్లంఘించి ఉదయం 6 నుంచి రాత్రి 9 వరకు తవ్వకాలు, 24 గంటల రవాణా అనుమతించినప్పటికీ ఆదాయం రెట్టింపు కాలేదని మన్నె క్రిశాంక్ తెలిపారు. ఈ పరిస్థితి చూస్తే ఇసుక ఆదాయం సాండ్ మాఫియా చేతుల్లోకి వెళ్లిపోతుందనే అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా, ప్రస్తుత ముఖ్యమంత్రి కార్యాలయ సీపీఆర్వోగా ఉన్న గుర్రం మల్సూర్ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీఎస్ఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా

# అణగారిన వర్గాల సమస్యలపై ఎమ్మార్పీఎస్ భవిష్యత్తు పోరాటాలు

- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక
- ఎమ్మార్పీఎస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ

**చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి, జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 03 చేవెళ్ల, మండలం దేవరంపల్లి.**

చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చేవెళ్ల మండల అధ్యక్షులు ఊరెంట ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చేవెళ్ల ఇంచార్జీ బ్యాతల శివశంకర్ మాదిగ హాజరై నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని ఎన్నుకొని మాట్లాడుతూ



భారత దేశంలో 31 సంవత్సరాలుగా సజీవంగా నిలబడి లక్ష్యాన్ని ముద్దాడిన ఏకైక సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ మాత్రమే అని ఈ 31 ఏళ్ల కాలంలో దండోరా జెండా మాదిగల వారికే పరిమితం కాకుండా సమస్త పీడిత అణగారిన వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు. ఎమ్మార్పీఎస్ మాదిగల కోసం ఏర్పాటుచేసినా,మాదిగల వరకే పరిమితం కాలేదని ఈ సమాజంలో పీడింపబడుతున్న ప్రతి వర్గం పక్షాన నిలబడి తన పోరాటాలను నిర్వహించిందని,పాలకులు విస్మరించినా,ప్రతిపక్షాలు పార్టీలు పట్టించుకోని సమస్యలు ప్రజల పక్షాన ఎజెండాగా చేసుకుని పాలకుల మెడలు వంచి అనేక సంక్షేమ పథకాలను ఫలితాల రూపంలో సమాజానికి అందించిందని గుర్తు చేశారు.

**ప్రతి వర్గం పక్షాన నిలబడి**

ఆరోగ్యశ్రీ అయినా వికలాంగుల పింఛన్లైన వృద్ధుల వితంతువుల పెన్షన్లైన ఆకలికేకాల పోరాటంతో రేషన్ కోట బియ్యం పెంపైన ఫాస్ట్ ట్రాక్కోర్టులైన ఇలా ప్రతి వర్గం పక్షాన నిలబడి సమాజం పట్ల తన బాధ్యతను నిర్వర్తించిందని గుర్తు చేశారు పీడిత వర్గాలను ఏకం చేసి దేశవ్యాప్త ఉద్యమాన్ని ఎమ్మార్పీఎస్ నిర్మిస్తుందని అన్నారు.

**నూతన కమిటీ నిర్మాణం**

దేవరంపల్లి గ్రామ అధ్యక్షునిగా ఎర్రవల్లి బిక్షపతి మాదిగ,ఉపాధ్యక్షులుగా ఎర్రవల్లి రమేష్ మాదిగ,కార్యదర్శిగా గడ్డమీద శ్రీనివాస్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా ఉమ్మెత్తల నరసింహులు మాదిగ, కోశాధికారిగా బండమీది శివయ్య మాదిగ,అధికార ప్రతినిధిగా బండమీది నవీన్ మాదిగలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కడమూరి నరేందర్ హైతబాద్ బాలు, హైతబాద్ యాదయ్య,బండమీది ప్రవీణ్,బేగర జంగయ్య,ఎర్ర రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గుండె పోటుతో వార్త విలేకరి సాంబోజి శేఖర్ మృతి

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**



చొప్పదండి మండలానికి చెందిన ప్రముఖ పాత్రికేయుడు సంబోజి శేఖర్ ఆకస్మికంగా మృతి. ప్రస్తుతం వార్త పత్రికలో రిపోర్టర్ గా పనిచేస్తున్న శేఖర్, నిబద్ధతతో వార్తలు అందిస్తూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. నిన్న రాత్రి అకస్మాత్తుగా అస్వస్థకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు అత్యవసనంగా ఆసుపత్రికి తరలించగా ఉదయం మరణించినట్లు వైద్యులు తెలిపారు. చొప్పదండి పత్రికా విలేకరిగా, ప్రైవేట్ ఉపాధ్యాయుడిగా మంచి గుర్తింపు పొందారు. దాదాపు 30 సంవత్సరాల పాత్రికేయ వృత్తిలో సేవలందించిన సంబోజి శేఖర్ శుక్రవారం నాడు గుండె పోటుతో మరణించడం పట్టణంలో విషాద వాతావరణం నెలకొంది.ఆయన మృతి జర్నలిజం రంగానికి తీరని లోటుగా భావిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే స్పందిస్తూ.. శేఖర్ ఆకస్మిక మృతి ఎంతో బాధాకరం, ప్రజల సమస్యలపై ఆయన చూపిన నిబద్ధత మరువలేనిది. వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి. ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించేందుకు ప్రయత్నిస్తాం అని తెలిపారు.ఇతర ప్రజా ప్రతినిధులు, పాత్రికేయ సంఘాలు కూడా శేఖర్ మృతిపై సంతాపం వ్యక్తం చేశాయి.

# కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 99 జయంతి వేడుకలు

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

భూమికోసం భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన విప్లవ వీరుడు తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దోడ్డి కొమరయ్య 99 జయంతి వేడుకలు చొప్పదండి పట్టణంలోని కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగాయి. అధ్యక్షులు జిట్ట కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. వారు మాట్లాడుతూ.. యువత దొడ్డి కొమురయ్య గారి అడుగుజాడల్లో వారి ఆశయాలు నెరవేర్చాలని కోరడం జరిగింది అలాగే ఈ వేదిక ద్వారా దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను పుస్తకాల్లో లిఖించి భావితరాలకు తెలియజేసే అవసరం ఎంతైనా ఉంది అలాగే హైదరాబాదులోని ట్యాంక్ బాండ్ పై దొడ్డి కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గుంటి రాజశేఖర్, నిట్టు లస్మయ్య, అప్పల రాజయ్య, నిట్టు మల్లయ్య,గుంటి రాజమల్లు, రాజన్నల తిరుపతి, భైర. కనుకయ్య, ,నిట్టు. మునేష్,నిట్టు శ్రీనివాస్, గుంటి సాగర్, కులసంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# క్రీస్తు నిస్వార్థ సిలువ త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

- విచారణ గురువు ఫాదర్ సాగర్

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 4 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్**

క్రీస్తు సిలువపై తన మరణం ద్వారా,సమస్త మానవాళి కోసం చేసిన నిస్వార్థ త్యాగానికి, ప్రేమకు ప్రతీకగా గుడ్ ఫ్రైడే నిలుస్తుందని విచారణ గురువు ఫాదర్ సాగర్ అన్నారు.శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.క్రీస్తు మరణ వృత్తాంతాన్నిచాటే14 స్థలాల వద్ద ప్రార్థనలతో పవిత్ర సిలువ మార్గాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ సాగర్ మాట్లాడుతూలోతైన



పాప కూపంలో పడిన సమస్త మానవాళిని క్రీస్తు తన బిడ్డలుగా భావించి,వారి పాపాల పరిహారార్థం సిలువపై తన రక్తాన్ని చిందించాడని పేర్కొన్నారు.ప్రేమ, కరుణ, త్యాగం, క్షమాగుణం లాంటి మహత్యాలను ప్రపంచానికి చాటిన యుగకర్త క్రీస్తు అని తెలిపారు.ఆయనను శిలువ వేసిన వారిది హద్దులు లేని క్రూరత్వమయితే,క్రీస్తు వారిపై చూపింది ఎల్లలు దాటిన క్షమాగుణమని స్పష్టం చేశారు.క్రీస్తు త్యాగాన్ని ధ్యానిస్తూ,మన హృదయాలను శుద్ధి చేసుకుని,ఆయన చూపిన ప్రేమ,శాంతిని మన జీవితాల్లోకి ఆహ్వానించాలని పేర్కొన్నారు.కావున క్యాథలిక్ విశ్వాసులు క్రీస్తు చూపిన సన్మార్గంలో నడుస్తూ,తమ పాపములకుపశ్చాత్తాపమును కలిగి ఉండాలని అన్నారు.అనంతరంవిశ్వాసులందరూ సిలువను ముద్దాడారు.క్రీస్తు మరణానికి చిహ్నంగా ఆయన ప్రతిమను ప్రత్యేక వస్త్రంతో కప్పి ఉంచారు.ఈ ప్రార్థనలో సిస్టర్స్ సుందరమ్మ,పుష్ప, దివ్య,జ్ఞాన సుందరి, అత్యధిక సంఖ్యలో క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు





- మహనీయుల పోరాటాలు నేటి యువతకు స్ఫూర్తి దాయకం

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 03 ఏప్రిల్**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా జమ్మికుంట తహాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) దొడ్డి కొమురయ్య గారి చిత్రపటాని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. వెట్టి చాకిరీ, దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన ఆయన సాహసం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గాన్ని నేటి యువత అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు గోపు తిరుపతి,ఎగిత అశోక్,కోరే రవీందర్,కొమురయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాలల ఆగడాలు అరికట్టాలి

**చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 03 షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా.**

రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు పూర్తి కాకముందే కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు అడ్మిషన్ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మానసిక వేధింపులకు గురిచేస్తున్నాయని ఏబీవీపీ రాష్ట్ర నాయకులు బర్ల శ్రీకాంత్ మండిపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు కంటే లాభాలే పరమావధిగా ఈ విద్యా సంస్థలు వ్యవహరిస్తున్నాయని ఆయన విమర్శించారు.

**తల్లిదండ్రులపై పెను ఒత్తిడి**

ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులు పరీక్షల సన్నద్ధతలో ఉండగా, కార్పొరేట్ కళాశాలల నుండి ప్రతిరోజూ పదుల సంఖ్యలో ఫోన్ కాల్స్ రావడం పట్ల శ్రీకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వేధింపుల పర్వం మా కాలేజీలో చేరండి.. డిస్కౌంట్లు ఇస్తాం. సీట్లు అయిపోతున్నాయి, అంటూ మార్కెటింగ్ ఏజెంట్లలా ఫోన్లతో విరుచుకుపడుతున్నారు.



విద్యార్థుల ఫోన్ నంబర్లు, వ్యక్తిగత సమాచారం ఈ కళాశాలలకు ఎలా అందుతున్నాయని ఆయన ప్రశ్నించారు. ఇది డేటా చౌర్యం కిందకే వస్తుందని పేర్కొన్నారు.మానసిక ఆందోళన నిరంతర కాల్స్ వల్ల అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారని, తలలు పట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."విద్యార్థి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సింది పోయి, బేరసారాలు చేస్తూ విద్యను వ్యాపార వస్తువుగా మార్చడం దుర్మార్గం. బర్ల శ్రీకాంత్, ఏబీవీపీ రాష్ట్ర నాయకులు ప్రభుత్వానికి డిమాండ్లు ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరియు విద్యాశాఖ తక్షణమే స్పందించాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తోంది:కఠిన చర్యలు అడ్మిషన్ల పేరుతో ఫోన్ కాల్స్ చేసి వేధిస్తున్న కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.డేటా విచారణ చేసి విద్యార్థుల వివరాలు కార్పొరేట్ సంస్థలకు ఎలా లీక్ అవుతున్నాయో విచారణ జరిపి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి.నిబంధనల అమలు ఉల్లంఘించి విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే అడ్మిషన్లు తీసుకోవడంపై నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలి.కార్పొరేట్ కళాశాలల ఆగడాలను ప్రభుత్వం అదుపు చేయకపోతే, విద్యార్థుల పక్షాన ఏబీవీపీ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని శ్రీకాంత్ హెచ్చరించారు. బర్ల శ్రీకాంత్, ఏబీవీపీ రాష్ట్ర నాయకులు

# కేరళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతల చురుకైన పాత్ర...

- అరణ్ముల నియోజకవర్గంలో దళిత సంఘం సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి జరితతో కలిసి పాల్గొన్న తుళ్లూరి బ్రహ్మయ్య.
- **అరణ్ముల, కేరళ:**

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

కేరళ రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని మరింత వేగవంతం చేస్తోంది. ఈ క్రమంలో పతనం తిట్టే జిల్లాలోని అరణ్ముల నియోజకవర్గంలో నిర్వహించిన దళిత సంఘం నాయకుల సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి జరిత కూడా హాజరై, దళితుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని నాయకులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ, కేరళలో కాంగ్రెస్ పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. దళితుల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించి, పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ సమావేశంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు దళిత సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# జమ్మికుంట ఎన్ సి సి ఉపాధ్యాయుడికి అరుదైన గౌరవం

- ఆర్మీ కి పునాదిగా నిలబడేది యన్.సి.సి

**జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 03 ఏప్రిల్**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.సి.సి. ఉపాధ్యాయుడు మేకమల్ల శ్రీనివాస్ కి ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రం ఫిలిం భవనం లో తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యాన "ఉగాది" పురస్కారం అందుకున్నాడు.

ఎన్.సి.సి. రంగంలో విద్యార్థులను నిష్ణాతులుగా తయారు చేస్తూ, గణితం బోధనకు పరిమితమవుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చే



విధంగా వ్యవహరిస్తూ జమ్మికుంట (టౌన్) పాఠశాల కు మంచి పేరు తీసుకురావడం పై ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు మరియు సహచర ఉపాధ్యాయులు ఒక ప్రకటన లో "హర్షం" వ్యక్తం చేశారు.

దేశానికి నిజమైన సైనికులను అందించే దిశగా, క్రమశిక్షణ కు మారు పేరుగా విద్యార్థులు నిలవాలని సన్మాన గ్రహీత యం. శ్రీనివాస్ సూచించారు. అందుకు గాను యన్.సి.సి. ఉపాధ్యాయుడిగా ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ మరింత సేవలు అందిస్తానని




పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబుతో పాటుగా ఉపాధ్యాయులు యం.సంతోష్, కె.రవీందర్ రెడ్డి, స్రవంతి, యేసుమని, జ్యోతి,వనజ, శైలజ, లక్ష్మి, ప్రేమలత, పద్మ, వైశాలి, త్రివేణి, తిరుమల, స్వరూప రాణి, ఎం.స్వామి, రాం. రాజయ్య, కె. సంపత్, సమ్మయ్య, ప్రభాకర్, వరదరాజు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రుల రాజధాని అమరావతి: యేపూరి దాలయ్య.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 3 ద్వారకాతిరుమల.**

ఆంధ్రుల రాజధాని అమరావతి ఇది ప్రజా రాజధాని అని ఇది చరిత్రాత్మక నిర్ణయమని రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి యేపూరి దాలయ్య అన్నారు.

ఒక ప్రకటనలో తెలిపారు.ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజల, ఆకాంక్షల మేరకు విజనరీ లీడర్ జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఎంతో ముందు చూపుతో తీసుకున్న నిర్ణయాన్ని యావత్ తెలుగు జాతి స్వాగతిస్తుందన్నారు. పార్లమెంట్లో అమరావతి చట్టబద్ధత బిల్లుకు, వ్యతిరేకంగా వైసిపి పార్టీ ఎంపీలు, వాక్ అవుట్ చేయడం వైసిపి దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని, వైసీపీని ప్రజలు మర్చిపోయే రోజులు త్వరలోనే ఉందని, ఆయన అన్నారు, ఆ పార్టీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి, పత్రిక సమావేశంలో మతిపోయి మాట్లాడుతున్నాడని,



కేంద్ర ప్రభుత్వంలో ఉన్న అన్ని పార్టీలు మద్దతు తెలపడం, జీర్ణించుకోలేక జగన్ ఇలా మాట్లాడుతున్నాడని అన్నారు.రాజధానిలేని రాష్ట్రానికి, దిక్సూచిలా నిలిచి, రైతులందరినీ ఒప్పించి, వేల ఎకరాల భూమిని సమీకరించి, అత్యున్నత ప్రమాణాలతో రాజధాని అమరావతి నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో, శంకుస్థాపన చేయించటమే, నారా చంద్రబాబు నాయుడు ముందు చూపుకు నిదర్శనమన్నారు. అభివృద్ధి ప్రదాత నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో, ప్రధాని నరేంద్ర మోడీ ఆశీస్సులతో, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని విధాల, అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తున్న, నారా చంద్రబాబు నాయుడుకి ఆంధ్ర ప్రజలందరూ కూడా అండగా నిలవాలన్నారు .పార్లమెంటులో, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని, ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందడం, ఈ ఆమోదానికి సహకరించిన ప్రతి పార్లమెంటు సభ్యులకి, అన్ని పార్టీల నాయకులకు, రాజమండ్రి పార్లమెంట్ ప్రతినిధి తరపున రాజమండ్రి పార్లమెంట్ అధికార యేపూరి దాలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తొండలగోపవరం లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశాలు

**•హాజరైన మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర, 03 ఏప్రియల్**



పేదవాడి సొంతింటి కలను నెరవేర్చిన ఉపముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్క గారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసిన లబ్ధిదారులు ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో ఎంపికైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకొని మధిర మండలం తొండల గోపవరం గ్రామపంచాయతీలో చేబ్రోలు సాంబయ్య దంపతులు గృహప్రవేశం సందర్భంగా ఈరోజు మండల కాంగ్రెస్ నాయకులు మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ సర్పంచ్ షేక్ కన్నశీ సాహెబ్ గ్రామ శాఖ అధ్యక్షులు చేబ్రోలు కృష్ణ నరెడ్ల వెంకటరెడ్డి వాసిరెడ్డి రవికుమార్ సందర్శించి వారికి శుభాకాంక్షలు తెలియ జేసినారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బొబ్బిళ్ళ వీరవెంకయ్య మేడేపల్లి భవాని శివకృష్ణ కాశిబోయిన అరుణ చేబ్రోలు యాలాద్రి బొబ్బిళ్ళ రాంబాబు వాసిరెడ్డి వెంకటరావు సూర్యదేవర వెంకటేశ్వరరావు నల్లమల బాబురావు ఇతరులు పాల్గొని నూతన గృహప్రవేశం చేసిన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసినారు

# రెండు చోట్ల 'మానవత' చలివేంద్రాలను ప్రారంభించిన గన్నవరం సీఐ శివప్రసాద్

**గన్నవరం, జన సముద్రం ప్రతినిధి సురేష్ ఏప్రిల్ 3:**

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శు క్రవారం గన్నవరం గాంధీ చౌక్ సెంటర్లోనూ, వెంకటేశ్వర థియేటర్ సమీపంలోనూ ఏర్పాటు చేసిన చలివేంద్రాలను గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.వి శివప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గన్నవరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మదుపల్లి బాలకృష్ణమూర్తి సిఐని సత్కరించారు. అనంతరం మజ్జిగ వితరణ కార్యక్రమం నిర్వహించారు. లక్నో ఎయిర్పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు దంపతుల దాతృత్వంతో మజ్జిగ







వితరణ చేపట్టారు. ఈ వేసవికాలమంతా రెండు చోట్లా ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్విరామంగా చల్లటి తాగునీరు అందుబాటులో ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బాలక్రిష్ణమూర్తితోపాటు, కన్వీనర్ కర్ర వరప్రసాద్, అధ్యక్షుడు వీసం ప్రసాదరావు, కార్యదర్శి వివి కృష్ణమోహన్, కోశాధికారి పొట్లూరి రామకృష్ణారావు, కమిటీ సభ్యులు గన్నే వెంకట్రావు, ఎస్ డి లాల్, వడ్లమూడి వెంకటేశ్వరరావు, వడ్లమూడి చంద్రశేఖర రావు, మోటమర్రి శేఖర్, ఎస్ ఏ వల్లి శివప్రసాద్ రెడ్డి, సంజీవరెడ్డి తదితర మానవతా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# అశ్వవాహనంపై శ్రీ కోదండరామస్వామి కటాక్షం





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 3:**

రెండో అయోధ్యగా విరాజిల్లుతున్నఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం రాత్రి అశ్వవాహనంపై స్వామివారు కటాక్షించారు.రాత్రి 7 గంటలకు స్వామివారి వాహన సేవ ప్రారంభమైంది. వాహనసేవ ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.స్వామి అశ్వవాహనం అధిష్టించి భక్తులకు కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తున్నారు. తన నామ సంకీర్తనతో కలిదోషాలకు దూరంగా ఉండమని ప్రబోధిస్తున్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ప్రశాంతి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు "దొడ్డి కొమురయ్య"

**• మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 3, 2026:**

నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య జయంతి ఉత్సవాలకు



మంచిర్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల కులాల సంఘాల ప్రతినిధులతో కలిసి హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, పి . చంద్రయ్య, మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం యువతకు మార్గదర్శకమని తెలిపారు. దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం వీరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహాల సంక్షేమ అధికారులు, యాదవ, కురుమ కుల సంఘాల ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వంగలపూడిలో కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ

**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 03/ జనసముద్రం న్యూస్ :**

మండలంలోని వంగలపూడి గ్రామ రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను నేడు పంపిణీ చేయనున్నట్లు తహాశీల్దార్ అంకం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు వంగలపూడి గ్రామ సచివాలయం ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు శ్రీనివాస్ అన్నారు. రైతులు తమ వద్ద ఉన్న పాత పాసుపుస్తకాలను అధికారులకు అప్పగించి, కొత్త పుస్తకాలను తీసుకోవాలని తహాశీల్దార్ సూచించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఈ నెల 4న క్యాతన్ పల్లి, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ పరీక్ష ఎన్నికకు పూర్తి ఏర్పాట్లు,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 3, 2026:**





మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 4వ తేదీన మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్ ల పరోక్ష ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి సబ్ కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు మనోజ్ తో కలిసి క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి బి-ఫామ్ జారీకి సంబంధించి ఫామ్-ఎ (అధికార ప్రతినిధి అధికరణ పత్రాలు)ను స్వీకరించారు. ఎన్నికల హాల్ను పరిశీలించి, బారికేడింగ్, భద్రతా ఏర్పాట్లు, సదుపాయాలను తనిఖీ చేసి ఎ.సి.పి. , ఎస్.ఐ. లతో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, పి. చంద్రయ్య, మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు చేయాలని, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే అతి పెద్ద బలం,

**•పిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,**
**•పదేళ్లు కష్టపడ్డ కార్యకర్తలను గుర్తించండి,**
**•మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,**
**• రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి,**
**•రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,,**
**•కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ నియామకం,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 3, 2026:**



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కార్యకర్తల పాత్ర మరువలేనిదని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు, శుక్రవారం రోజున రామకృష్ణాపూర్ ఎమ్మెన్నార్, గార్డెన్లో నూతనంగా నియమించబడిన మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులకు, నియామక పత్రాలు అందజేశారు, ఈ సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని, తెలంగాణను అన్ని విధాల అభివృద్ధి చేయడానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, అహర్నిశలు కృషి చేస్తున్నారని, తెలంగాణ ప్రజల సంక్షేమానికై రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు, రానున్న జడ్పిటిసి, ఎంపీటీసీ, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా నిలవాలని, నూతనంగా మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా నియమింపబడ్డ, నాయకులు కాంగ్రెస్ పార్టీని పటిష్టపరిచే విధంగా పనిచేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకురావాలని అన్నారు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెడుతున్నట్టు, నూతనంగా మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ పదవుల్లో నియమించబడ్డ నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో మూడు స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడం జరిగిందని, మంచిర్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలు, తమ భుజస్కందాలపై వేసుకొని, పది సంవత్సరాలు, అనేక కష్టాలు ఎదుర్కొన్నారని, వెంటనే పార్టీ అధినాయకత్వం వారిని గుర్తించి పదవులు ఇవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావంత్, మంచిర్యాల జిల్లా డిసిసి ప్రెసిడెంట్ పిన్నింటి రఘునాథరెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, పాల్గొన్నారు

# పరువు పేరిట బిడ్డను బలి చేసిన తండ్రి మానవత్వమా నీవెక్కడ..?

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03**

పల్నాడు జిల్లా మాచర్లలో గత మార్చి 18న జరిగిన యువతి చౌడేశ్వరి (22) అనుమానాస్పద మృతి కేసు మిస్టరీ వీడింది. కన్న తండ్రి చంద్రశీను తన కుమార్తెను ప్రేమ వివాహం చేసుకుందన్న కోపంతో హత్య చేసి, ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడని పోలీసు విచారణలో బయటపడింది. ఈ దారుణం కేవలం ఒక కుటుంబ దురంతం కాదు. ఇది భారతదేశంలో ఇప్పటికీ కులం, మతం, పరువు పేరిట జరుగుతున్న మానవ హత్యల భయంకరమైన వాస్తవానికి మరో ఉదాహరణ.మాచర్లకు చెందిన వ్యాపారి చంద్రశీను కుమార్తె చౌడేశ్వరి అదే ప్రాంతానికి చెందిన నాగరాజును ప్రేమించి, నిశ్చితార్థానికి రెండు రోజుల ముందు వెళ్లిపోయి పెళ్లి చేసుకుంది. తండ్రి మాత్రం ఆమెను ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడికి ఇచ్చి పెళ్లి చేయాలని నిశ్చయించుకున్నాడు. ప్రేమ వివాహం వల్ల తన పరువు తీసిందన్న ఆగ్రహంతో చంద్రశీను ముందు తన కుమార్తెను నగలు దొంగిలించిందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కానీ విచారణలో ఆమె కట్టుబట్టలతోనే వెళ్లినట్లు తేలింది. పెద్దల మధ్యవర్తిత్వంతో ఐదు రోజులు పుట్టింట్లో ఉండి మార్చి 19న భర్త వద్దకు వెళ్లాలని ఒప్పందం కుదిరింది. కానీ మార్చి 18న రాత్రి చౌడేశ్వరి అనుమానాస్పదంగా మృతి చెందింది.



పోస్టుమార్టం నివేదికలో ఆత్మహత్య కాదని తేలడంతో పోలీసులు తండ్రిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఆయన భార్య, కుమారుడిని పొలానికి పంపి మేనల్లుడు పచ్చిపాల శీనుతో కలిసి నిద్రిస్తున్న కుమార్తె ముఖంపై దిండు అదిమి చంపేశాడని అంగీకరించాడు. ఆ తర్వాత ఆత్మహత్యగా చూపించేందుకు ప్రయత్నించాడు. "కుమార్తె పెళ్లిని ఘనంగా చేయాలనుకున్నాను.. కానీ ప్రేమ పెళ్లి చేసుకుని నా పరువు తీసింది కాబట్టి చంపాను" అని నిందితుడు నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.ఇది కేవలం ఒక కేసు మాత్రమే కాదు. జాతీయ నేర రికార్డుల బ్యూరో (చీజ=దీ) డేటా ప్రకారం 2023లో దేశవ్యాప్తంగా 38 పరువు హత్యలు అధికారికంగా నమోదయ్యాయి. ఇది ఆరు సంవత్సరాలలో అత్యధికం. ఝార్ఖండ్‌లో 9, హర్యానాలో 6, మధ్యప్రదేశ్, పంజాబ్‌లో 5 చొప్పున కేసులు నమోదు కాగా ఉత్తరప్రదేశ్‌లో 4 కేసులు ఉన్నాయి. 2022లో 18 కేసులు, 2021లో 33 కేసులు నమోదు కావడం గమనార్హం. ఇవి అధికారిక కేసులు మాత్రమే. ఇంకా ఎన్నో కేసులు ఆత్మహత్యగా, ప్రమాదాలుగా చిత్రీకరించబడుతున్నాయి. వాస్తవ సంఖ్యలు ఇందులో ఎన్నో రెట్లు ఎక్కువ అని సామాజిక కార్యకర్తలు, మానవ హక్కుల సంఘాలు అంటున్నాయి. చీజ=దీ 2024, 2025 సంవత్సరాల పూర్తి గణాంకాలు ఇంకా అధికారికంగా వెలువడలేదు.పశువులు కూడా తమ సొంత బిడ్డలను చంపుకోవు. ఆడ జంతువులు తమ పిల్లలను రక్షించడానికి ప్రాణాలు త్యాగం చేస్తాయి. కానీ మనిషి..? కులం, మతం, పరువు, గౌరవం అనే మూఢ నమ్మకాల పేరిట తన సొంత రక్తాన్ని, తన బిడ్డను హత్య చేస్తున్నాడు. ఇది క్రూర మృగం కంటే కూడా భయంకరం. ఈ సమాజంలో యువతి ప్రేమించి పెళ్లి చేసుకోవడం పరువు తీయడంగా మారింది. ఆడపిల్ల జీవితం తనది కాదు, కుటుంబం, సమాజం, కులం ఆధీనంలో ఉందన్న భయంకరమైన మనస్తత్వం ఇంకా ఉనికిలో ఉంది. విద్య, ఆధునికత, సమానత్వం అన్నీ కేవలం మాటలకే పరిమితంగా మిగిలిపోతున్నాయి. చౌడేశ్వరి కేసు మనకు గుణపాఠం చెబుతోంది. పరువు హత్యలు కేవలం కుటుంబ వ్యవహారం కాదు. ఇవి సమాజానికి ముప్పు. ఇవి మానవ హక్కుల ఉల్లంఘన. ప్రభుత్వాలు, న్యాయవ్యవస్థ, సమాజం కలిసి ఈ మూఢాచారాలను నిర్మూలించాలి. కులం, మతం అనే గోడలు కూల్చివేయాలి. లేకపోతే మనం మానవులంగా కాకుండా క్రూర మృగాలుగా మారిపోతాము.

# "ఏప్రిల్ 7 న బస్ భవన్ బచావో" టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ పిలుపు

**3 ఏప్రిల్ జనసముద్రం సికింద్రాబాద్**

ఆర్టీసి సంస్థ తరఫున బస్ భవన్ ను నిర్మించుకుని దశాబ్దాల కాలం పాటు ఉమ్మడి రాష్ట్రంతో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా ఆర్టీసి యాజమాన్యం కార్మికులకు మరియు సంస్థకు సంబంధించిన కార్య కలాపాలను కొనసాగిస్తూ వస్తోంది. ఈ బస్ భవన్ ను ఎ బ్లాక్ మరియు బి బ్లాక్ పేర్లతో 2 విభాగాలుగా విభజించి ఎ బ్లాక్ ను ఆంధ్రప్రదేశ్ ఆర్టీసికి, బి బ్లాక్ ను తెలంగాణ ఆర్టీసికి కేటాయించి ఎవరి కార్యకలాపాలు వారు చేసుకుంటున్న క్రమంలో అకస్మాత్తుగా తెలంగాణ ప్రభుత్వం మార్చి 31 న బస్ భవన్ కు చెందిన బి బ్లాక్ కార్యాలయమును జిఎస్టీ శాఖ వారికి మరియు ఇన్కం ట్యాక్స్ శాఖ వారికి ఏకపక్షంగా కేటాయించి ఉత్తర్వులు జారీ చేసిందని, అందులో భాగంగా ఈ రోజు జిఎస్టీ ఉన్నతాధికారులు మరియు ఇన్కం ట్యాక్స్ ఉన్నతాధికారులు మూకుమ్మడిగా బస్ భవన్ కు చేరుకుని బి-బ్లాక్ గేటుకు వేసి యున్న తాళాలను పగులగొట్టి కార్యాలయమును ఆక్రమించుకున్న చర్యలను జెఏసి తీవ్రంగా ఖండిస్తూ వెంటనే ప్రభుత్వం విడుదల చేసిన జీవోను రద్దు పరిచి ఆర్టీసి బస్ భవన్ ఎ-బ్లాక్ కార్యాలయమును వెంటనే ఖాళీ చేయాలని డిమాండ్ చేశారు. షెడ్యూల్-9 లో ఉన్నటువంటి ఉమ్మడి ఆస్తుల పంపకాలు నేటివరకు పూర్తి కానప్పటికీ మరియు విధాన పరమైన నిర్ణయాలు ఆర్టీసి ఉమ్మడి ఆస్తులపై జరగనప్పటికీ, అలాగే కార్పొరేషన్ ఆస్తులపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి అధికారం లేనప్పటికీ అధికార బలంతో ఏకపక్షంగా ఆర్టీసి కార్యాలయమును స్వాధీన పరచుకోవడం సమంజసం కాదని జెఏసి నాయకులు జెఏసి ఛైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి.మౌలానా, కో-కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్,



బి.యాదగిరిలు నేడు జరిగిన సమావేశంలో అన్నారు. ఆర్టీసి సంస్థకు చెందిన ఆస్తులను కొల్లగొట్టాలనే ఆలోచనతో మరియు ఆర్టీసిని ప్రైవేటీకరణ చేయడంలో భాగంగానే సంస్థలో ఒక్కొక్కటిగా ఆస్తులను అన్యాక్రాంతం కాంగ్రెస్ ప్రభుత్వం చేయడానికి నిరసనగా తేది 07-04-2026న "బస్ భవన్ బచావో" కార్యక్రమానికి జెఏసి పిలుపు నిస్తోందని తెలిపారు. కావున ఈ "బస్ భవన్ బచావో" కార్యక్రమమును గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పని చేస్తున్న అన్ని కార్మిక సంఘాలకు చెందిన నాయకులు, కార్మికులు తమ తమ విభేదాలు విడనాడి, ఐకమత్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అలాగే 07-04-2026న "బస్ భవన్ బచావో" కార్యక్రమానికి మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోని డిపోలలో గేటు ధర్నాలు, నిరసన ప్రదర్శనలు పెద్దయెత్తున నిర్వహించాలని జెఏసి నాయకులు కోరారు. ఈ సమావేశంలో జెఏసి కోశాధికారి బి.యాదయ్య, జె.రాఘవులు, ఎన్.కమలాకర్ గౌడ్, డి.గోపాల్, బుద్ధ విశాల్, నగేష్ పటేల్, రాం చందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

JAC ప్రచార కార్యదర్శి

# కంటతడి పెట్టించిన యేసుక్రీస్తు శిలువయాత్ర ప్రదర్శన

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 03**

గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని సాగర్ మాత దేవాలయంలో శుక్రవారం ప్రదర్శించిన యేసుక్రీస్తు శిలువయాత్ర ప్రదర్శన పలువురిని కంటతడి పెట్టించింది. లోకంలో అందరి పాపాలను తొలగించేందుకు కల్వరిగిరిలో శిలువను భుజం మీద మోసుకొని ఏసుప్రభువు పడిన కష్టాలను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ దృశ్యాలను తిలకించిన భక్తుల మనస్సు చలించాయి. ఏసు శిలువ యాత్రలో 14 స్థానాల్లో హేరోదు రాజు పిలాతు ఇచ్చిన మరణతీర్పు. రాజభటులు ఏసుపై శిలువను మోయించడం. కన్నతల్లి మేరిమాత ఎదురుపడటం, వేరోనికమ్మ ఎసు ముఖాన్ని తుడవటం, జేరూసలేం స్త్రీలు ఎదురుపడి విలపించటం, యేసును శిలువకు బంధించి కొరడాలతో కొట్టడం, శిలువ వేసిన యేసును దించటం, సమాధిలో ఉంచే సన్నివేశాలు కంటతడి పెట్టించాయి. ప్రశ్చాత్తాపపడటం, పాప క్షమాపణ పొందటం ఏసు శిలువయాత్రలో చోటు చేసుకున్నాయి. ఏసుక్రీస్తు పాత్రను దుగ్గెంపూడి సుభాష్రెడ్డి రక్తి కట్టించారు. అనంతరం దేవాలయంలో



ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ నముబలి హజా కార్యక్రమంలో పాల్గొని భక్తులను దేశించి ప్రసంగించారు. దీనికి ముందు.ఏసు ముఖాన్ని తుడవటం,స్త్రీలు ఎదురుపడి విలపించటం, యేసును శిలువకు బంధించి కొరడాలతో కొట్టడం, శిలువ వేసిన యేసును దించటం, సమాధిలో ఉంచే సన్నివేశాలు కంటతడి పెట్టించాయి. ప్రశ్చాత్తాపపడటం, పాప క్షమాపణ పొందటం ఏసు శిలువయాత్రలో చోటు చేసుకున్నాయి.స్త్రీలు ఎదురుపడి విలపించటం, యేసును శిలువకు బంధించి కొరడాలతో కొట్టడం, శిలువ వేసిన యేసును దించటం, సమాధిలో ఉంచే సన్నివేశాలు కంటతడి పెట్టించాయి. ప్రశ్చాత్తాపపడటం, పాప క్షమాపణ పొందటం ఏసు శిలువయాత్రలో చోటు చేసుకున్నాయి. ఏసుక్రీస్తు పాత్రను దుగ్గెంపూడి సుభాష్రెడ్డి రక్తి కట్టించారు.



సాగర్ మాత దేవాలయంలో యేసుక్రీస్తు శిలువయాత్ర ప్రదర్శనలో పాత్రధారి సుభాష్రెడ్డి విజయపురిసౌత్

అనంతరం దేవాలయంలో ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ దివ్యబలిపూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులనుద్దేశించి ప్రసంగించారు. దీనికి ముందు ఉదయం సాగర్ మాత ఆలయంలో వేలాది మంది భక్తులు ఉపవాస దీక్షలలో పాల్గొన్నారు. 40 రోజుల పాటు మాలలు ధరించినసాగర్మాత భక్తులు ప్రార్థనలు నిర్వహించి మాలలు విరమించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు డి ఇన్నారెడ్డి, జెక్కిరెడ్డి చిన్నపరెడ్డి, శౌర్రాజు, కట్టారాజు, శౌరిబాబు, ఎం మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లలో కుక్కునూరుకు సమగ్ర అభివృద్ధి -- సర్పంచ్ రావు మీనా వినోద్





**కుక్కునూరు 3 ఏప్రిల్ 2026, జనసముద్రం ప్రతినిధి మణికంఠ.**

ఏప్రిల్ 2 నిన్న పంచాయితీ సర్పంచ్‌ల, వార్డు మెంబర్లు పదవీకాలం ముగింపు సందర్భంగా ఈరోజు కుక్కునూరు సర్పంచ్ రావు మీనా వినోద్ గారు గ్రామ అభివృద్ధిపై సమగ్ర వివరాలు వెల్లడించారు. గత ఐదేళ్లలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేశామని తెలిపారు. పంచాయితీ పరిధిలో మంచినీటి సమస్యను పూర్తిగా తగ్గించే దిశగా పైప్‌లైన్ వ్యవస్థను విస్తరించి, కొత్త బోర్లు త్రవ్వించి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి నీరు నిల్వ ఉండకుండా సమగ్ర చర్యలు చేపట్టామని వివరించారు.

అలాగే గ్రామ రహదారులను అభివృద్ధి చేస్తూ గ్రావెల్ రోడ్లు నిర్మించి, ప్రతి వీధిలో ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేసి రాత్రివేళ ప్రజలకు భద్రత కల్పించామని తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా విద్యార్థులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో సొంత నిధులతో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించామని వెల్లడించారు. 2022లో గోదావరి వరదల సమయంలో కుక్కునూరు గ్రామం నీటముని గిపోవడంతో పునరావాస కాలనీల్లో ఉన్న నిర్వాసితులకు తాగునీటి సమస్య తలెత్తిన వేళ, సొంత నిధులతో మంచినీటి ట్యాంకర్లలను తమ ట్రాక్టర్ ద్వారా సంవత్సరం పొడవునా హ్యాండ్ బోర్లు వేసేవరకు ఉచితంగా నీరు సరఫరా చేసినట్లు తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు బయటకు రావడానికి భయపడుతున్న తరుణంలో తాము భయపడకుండా పరిశుద్ధ కార్మికుల సహకారంతో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు అవసరమైన సేవలను అందించామని గుర్తు చేసుకున్నారు. పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇస్తూ తడి-పొడి చెత్త వేరు చేసే కేంద్రాలను ఏర్పాటు చేసి చెత్త నిర్వహణను సమర్థవంతంగా అమలు చేశామని పేర్కొన్నారు. డ్రైనేజీలను నిరంతరం శుభ్రపరచడం, దోమల నివారణ కోసం తరచూ మందులు పిచికారీ చేయడం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గ్రామంలో పాఠశాలలు, ఆంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధి, ఆరోగ్య శిబిరాల నిర్వహణ, సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించడం వంటి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేశామని చెప్పారు. యువతకు క్రీడా సదుపాయాలు కల్పించడం, గ్రామ సభల ద్వారా ప్రజల సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కరించే విధంగా పనిచేశామని తెలిపారు. శ్మశాన వాటిక అభివృద్ధి వంటి ప్రాథమిక అవసరాలపైనా దృష్టి సారించినట్లు చెప్పారు.

ఈ అభివృద్ధి కార్యక్రమాలు వార్డు సభ్యుల సహకారంతోనే సాధ్యమయ్యాయని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, కుక్కునూరు గ్రామ అభివృద్ధి ప్రయాణం ఇలాగే కొనసాగాలని సర్పంచ్ రావు మీనా వినోద్ గారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మకు ఘన వీడ్కోలు..

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్;**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంవత్సర కాలం పాటు శిక్షణ కలెక్టర్‌గా విధులు నిర్వహించిన సౌరబ్ శర్మ శిక్షణ పూర్తిచేసుకుని వెళ్తున్న సందర్భంగా గురువారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటిడిఏ పీవో రాహుల్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, శిక్షణ కాలంలో సౌరబ్ శర్మ పరిపాలనా పనితీరులో చూపిన నిబద్ధత, కృషి ప్రశంసనీయమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం కనబరిచారని తెలిపారు . తాను కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా శిక్షణలో ఉన్న సమయంలో పొందిన అనుభవాలను పంచుకుంటూ, తన వద్ద పనిచేసిన అటెండర్ నుండి మర్యాద, గౌరవం వంటి విలువలను నేర్చుకున్నానని తెలిపారు.దివ్యాంగుల విద్యార్థుల కోసం పాఠశాల నిర్మాణానికి సౌరబ్ శర్మ రూపొందించిన ప్రత్యేక డిజైన్ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిందని , ఆయన సృజనాత్మకతను అభినందించారు.ఐటిడిఏ



పీవో రాహుల్ మాట్లాడుతూలి , వైవిధ్యమైన జిల్లాలో శిక్షణ పొందిన సౌరబ్ శర్మ ఎంతో అనుభవం సంతరించుకున్నారని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకుని ఢిల్లీ నీతి ఆయోగ్‌లో ఆరు నెలల శిక్షణ కోసం వెళ్తున్నారని చెప్పారు. జిల్లాలో సికిల్ సెల్ అనీమియా సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, గిరిజన ప్రాంతాల్లోని పిల్లలకు పరీక్షలు నిర్వహించడంలో ఆయన ప్రత్యేక చొరవ తీసుకున్నారని వివరించారు. అలాగే, సికిల్ సెల్ అనీమియా పై ప్రత్యేక ప్రాజెక్ట్ రూపొందించి సమర్పించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ మాట్లాడుతూలి , జిల్లాలో శిక్షణ పూర్తి చేసుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్ అంకిత్, పూర్వ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మార్గదర్శకత్వం, అన్ని శాఖల అధికారుల సహకారంతోనే విజయవంతంగా శిక్షణ పూర్తి చేయగలిగానని తెలిపారు. ఈ జిల్లాలో శిక్షణ కాలంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల గురించి తెలుసుకునే అవకాశం లభించిందని అన్నారు .సౌరబ్ శర్మ ఒక కష్టపడి పనిచేసే అధికారి అని, బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ వినయంతో వ్యవహరిస్తారని అధికారులు కొనియాడారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం అధికారులు శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో మధు, సిపిఓ సంజీవరావు, ఏవో అనంత రామకృష్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అందుకే ఆయనతో మళ్లీ నటించాలనుకుంటున్నా!

కథల ఎంపికలో ఆచితూచి అడుగులేస్తూ..దక్షిణాదిలో మంచి క్రేజ్ సంపాదించుకుంది కథానాయిక సంయుక్తా మేనన్. ప్రస్తుతం 'స్లమ్ డాగ్', 'బెంజ్' లాంటి చిత్రాలతో తీరిక లేకుండా గడుపుతోందీ తార. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. తనకు మళ్లీ కథానాయకుడు ధనుష్‌తో కలిసి నటించాలని ఉందని చెప్పింది. "'సార్' సినిమా కోసం ధనుష్‌తో పనిచేయడం మంచి అనుభవం. ఆయన అద్భుతమైన నటుడు. సెట్లో చాలా తక్కువ మాట్లాడతారు. ఆయన ఒక స్క్రిప్ట్‌ను ఎంచుకున్నారంటే.. అది మంచి స్క్రిప్ట్ అని ప్రేక్షకులకు కూడా తెలుస్తుంది. కెమెరా ముందు ఆ ఒక్క క్షణం కోసమే ఆయన తన శక్తినంతా దాచుకున్నట్లు అనిపిస్తుంది. దర్శకుడు యాక్షన్ అనగానే.. తన సర్వస్వం ఇచ్చేస్తారు. అందుకే నేను మళ్లీ కలిసి పనిచేయాలనుకునే నటుల్లో ధనుష్ ముందు వరుసలో ఉంటార"ని చెప్పింది సంయుక్త.

## నందమూరి బాలకృష్ణ మరో కథ సిద్ధమా!



కథానాయకుడు నందమూరి బాలకృష్ణ సినిమాల విషయంలో జోరు చూపిస్తున్నారు. ప్రస్తుతం ఆయన గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇదిప్పుడు చిత్రీకరణ దశలోనే ఉంది. దీని తర్వాత దర్శకుడు వివేక్ ఆత్రేయతో ఓ చిత్రం చేయనున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. కాగా, ఇప్పుడాయనకి మరో యువ దర్శకుడు కథ వినిపించినట్లు తెలుస్తోంది. 'నాంది' చిత్రంతో ప్రేక్షకుల్ని మెప్పించిన విజయ్ కనకమేడల బాలయ్య కోసం ఓ శక్తిమంతమైన పోలీసు కథ సిద్ధం చేసినట్లు సమాచారం. దీన్ని ఇప్పటికే ఆయనకు వినిపించగా సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. పూర్తి స్క్రిప్ట్ విన్నాక దీనిపై తుది నిర్ణయం వెలువడే అవకాశముంది.

## ఓటీటీలోకి సైకలాజికల్ థ్రిల్లర్ 'ఎస్.సరస్వతి'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే!



వరలక్ష్మి శరత్‌కుమార్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన సైకలాజికల్ థ్రిల్లర్ 'ఎస్.సరస్వతి'. గత నెలలో విడుదలైన ఈ చిత్రం సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. వరలక్ష్మి శరత్‌కుమార్ నిర్మాణంలో వచ్చిన ఈ సినిమాలో జీవా, ప్రకాశ్ రాజ్, మురళీ శర్మ, రావు రమేశ్, ప్రియమణి కీలక పాత్రల్లో కనిపించారు.కథేంటంటే..: లక్ష్మి (వరలక్ష్మి శరత్ కుమార్) అనాథ. ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నర్స్‌గా పని చేస్తుంటుంది. ఆగస్టు 15న తన కూతురు ఎస్.సరస్వతిని స్కూల్‌లో దించి ఉద్యోగానికి వెళ్లిపోతుంది. కానీ, సాయంత్రం తిరిగి వచ్చేసరికి ఆ పాప స్కూల్‌లో కనిపించదు. దీనిపై ఆ స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే అసలు సరస్వతి పేరుతో లక్ష్మి చెప్పిన క్లాస్‌లో ఏ అమ్మాయి లేరని చెబుతుంది. కట్ చేస్తే.. స్కూల్‌లో తన పాపను ముగ్గురు అత్యాచారం చేసి చంపారని.. ఆ శవాన్ని ఓ చోట పాతిపెట్టానని ఆ మరుసటి రోజే పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కుతుంది లక్ష్మి. అయితే పోలీసులు ఆమె చెప్పిన ప్రదేశంలో తవ్వి చూడగా శవం ఏమీ కనిపించదు. దీంతో ఏ సాక్ష్యాలు లేవని పోలీసులు కేసు నమోదు చేయకుండానే వదిలేస్తారు. దీనిపై ఆమె న్యాయవాది రామానుజం (ప్రకాశ్ రాజ్) సహాయంతో కోర్టు మెట్లు ఎక్కినప్పటికీ సాక్ష్యాలు లేవనే కారణంతో అక్కడా కేసును కొట్టేయాల్సి వస్తుంది. సరిగ్గా అప్పుడే లక్ష్మి తన కూతుర్ని చంపారనే కారణంతో ఓ జడ్జిని, ఐఏఎస్ అధికారిని, పోలీస్‌ని హత్య చేస్తుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అసలు లక్ష్మి ఎవరు? ఆమె కథేంటి? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి.

## ఆ సమయంలో నేనెంతో బాధ పడ్డా: మాళవిక మోహనన్

ఒంటరితనం వల్ల తాను ఎంతో బాధ పడ్డానని నటి మాళవిక మోహనన్ తెలిపారు. సోషల్‌మీడియా వేదికగా మార్చి నెల అనుభవాలను అభిమానులతో పంచుకున్న ఆమె ఈమేరకు పోస్ట్ పెట్టారు. గత నెల తనకు మిశ్రమ అనుభూతులను అందించిందని ఆమె అన్నారు. "గత నెల నాకెన్నో అనుభూతులు అందించింది. అత్యంత ముఖ్యమైన విషయం ఏమిటంటే.. త్యాగరాజన్ కుమారరాజ దర్శకత్వంలో 'పాకెట్ నవల్' కోసం వర్క్ చేయడం. అత్యుత్తమ దర్శకుల్లో ఆయన ఒకరని నిస్సందేహంగా చెప్పగలను. ఆయన మూవీ మేకింగ్ స్టైల్‌ను గమనించడం.. ఆయన మార్గదర్శకత్వంలో నటిగా నన్ను నేను మలుచుకోవడం.. కెరీర్‌పరంగా అదొక అద్భుతమైన సృజనాత్మక అనుభవం. షూటింగ్‌లో భాగంగా నెలలో చాలా రోజులు చెన్నైలోనే గడిపా. వర్క్ మంచిగానే ఉన్నప్పటికీ ఇంటికి అంతకాలం దూరంగా ఉండటం ఊహించిన దానికంటే ఎక్కువగా కుంగదీసింది. రోజంతా కష్టపడి ఇంటికి తిరిగి వచ్చేసరికి ఒక్కదాన్నే ఉన్నాననే ఫీలింగ్ అంత సులభంగా తీసుకోలేకపోయా. నా కుటుంబసభ్యులు నన్ను చూడటానికి చెన్నై వచ్చినప్పుడు నాకెంతో ఉపశమనంగా అనిపించింది. చెన్నై, మహాబలిపురంలోని దేవాలయాలను సందర్శించా. ఇష్టమైన భోజనం చేశా. హాయిగా సమయాన్ని ఆస్వాదించా. కొన్ని రోజుల క్రితమే ముంబయికి తిరిగివచ్చా. ఇంటికి దూరంగా ఉన్నాననే భావన నుంచి బయటకు వచ్చేందుకు సాయంత్రం వేళల్లో పడవ ప్రయాణానికి వెళ్లేదానిని " అని మాళవిక రాసుకొచ్చారు.




## ఆ చిన్న చిన్న అలవాట్లే నన్ను నిలబెడుతున్నాయి: శ్రీలీల

ఒకవైపు వరుస సినిమాల్లో అలరిస్తూనే మరోవైపు డాక్టర్ పట్టా అందుకున్నారు నటి శ్రీలీల . వ్యక్తిగత జీవితాన్ని, వృత్తిని బ్యాలెన్స్ చేసుకోవడం గురించి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు."పాత్రలో లీనమవడం ఎంత ముఖ్యమో, దానినుంచి బయటకు రావడం కూడా అంతే ముఖ్యం. షూటింగ్ ఒత్తిడి నుంచి బయటపడటానికి నేను కొన్ని చిన్నచిన్న అలవాట్లను చేసుకున్నాను. సంగీతం వినడం, కాసేపు ఒంటరిగా గడపడం, కుటుంబసభ్యులతో వీడియో కాల్‌లో మాట్లాడటం వంటివి నాకు ఉపశమనాన్ని ఇస్తాయి. ఫ్రెండ్స్‌తో చిట్‌చాట్ చేయడం నాకు రిలీఫ్‌గా ఉంటుంది. నేను పని ఒత్తిడిని ఇంటికి తీసుకెళ్లకూడదని ప్రయత్నిస్తాను. ఒకవేళ పొరపాటున అలా జరిగినా, పైన చెప్పిన చిన్న చిన్న పద్ధతులు నన్ను మళ్లీ మామూలు స్థితికి తీసుకువస్తాయి. కొన్నిసార్లు పరిస్థితులకు అనుగుణంగా మనల్ని మనం సర్దుబాటు చేసుకుంటూ ముందుకుసాగడమే ఏకైక మార్గం" అని శ్రీలీల తెలిపారు.ప్రస్తుతం శ్రీలీల కోలీవుడ్‌లో బిజీగా మారింది. 'పరాశక్తి'తో తమిళనాట అడుగుపెట్టిన ఆమె ధనుష్‌తో కలిసి 'డీ55' (వర్కింగ్ టైటిల్)లో నటిస్తోంది. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఇది రానుంది. దీనితో పాటు అనురాగ్ బసు దర్శకత్వంలో బాలీవుడ్ ఎంట్రీకి కూడా శ్రీలీల సిద్ధమవుతున్నారు.



## 'పెద్ది' పెహల్వాన్

'పెద్ది' సినిమా విడుదల ఆలస్యం కావడం లేదనే సంకేతాల్నిచ్చారు కథానాయకుడు రామ్‌చరణ్. అందుకు తగ్గట్టుగానే చిత్రబృందం ప్రచార కార్యక్రమాల్ని కొనసాగిస్తోంది. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని చిత్రబృందం గురువారం 'పెద్ది' కొత్త పోస్టర్‌ని విడుదల చేసింది. పెహల్వాన్ అవతారంలో, గద చేతపట్టి ఆ పోస్టర్‌లో కనిపిస్తున్నారు రామ్‌చరణ్. ఇటీవల ఆయనని కలిసిన 'రాకాస' చిత్రబృందంతో సరదాగా మాట్లాడుతూ 'మా సినిమా విడుదల ఆలస్యం కావడం లేదని, ఆ విషయాన్ని మీరూ అందరికీ చెప్పండి' అంటూ వ్యాఖ్యానించారు. ఆ మాటలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గత కొన్ని రోజులుగా 'పెద్ది' మరోసారి వాయిదా పడుతుందంటూ జరుగుతున్న ప్రచారానికి రామ్‌చరణ్ ఫుల్‌స్టాప్ పెట్టినట్లైంది. మరి ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న 'పెద్ది' సినిమా ముందు అనుకున్నట్టుగానే ఈ నెల 30నే వస్తుందా, లేక వాయిదా పడుతుందా అనే విషయంపై మరింత స్పష్టత రావాలంటే కొన్నాళ్లు ఆగాల్సిందే. ఈ చిత్రంలో రామ్‌చరణ్ సరసన జాన్వీ కపూర్ నటిస్తున్నారు. శివరాజ్‌కుమార్ ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకుడు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. సంగీతం: ఎ.ఆర్.రెహమాన్.



# ఈనెల (ఏప్రిల్) 26, 27, 28వ తేదీ లలో తిరుపతి లో జరిగే

# ఏఐటియుసి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఏప్రిల్ 3;**
ఏఐటియుసి మహాసభల కరపత్రాన్ని శుక్రవారం నర్సరావుపేట పట్టణంలోని సీపిఐ పార్టీ ఆఫీసు లో విడుదల చేయడం జరిగింది. ఈనెల 26, 27, 28 తేదీలలో తిరుపతి నగరంలో మహాసభలు జరగనున్నాయని ఈ మహాసభను జయప్రదం చేయాలని కాసా రాంబాబు పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో ముఖ్య అతిథిగా ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజిత్ కౌర్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జి. ఈశ్వరయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ ఎస్. వెంకట సుబ్బారావు, రావులపల్లి రవీంద్ర, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ వి. రాధాకృష్ణమూర్తి తదితరులు హాజరు కానున్నారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన ఈ మహాసభల్లో భవిష్యత్తు కార్యక్రమం రూపొందించుకొని పోరాటాలకి రూప కల్పన చేసేందుకు ఈ మహాసభలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ ఏరియా కార్యదర్శి చక్రవరం సత్యనారాయణ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వైదన వెంకట్, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి ఎస్కే జాను సైదా, వెంకటేష్, జగదీష్, వెంకటేష్, తిరుపతయ్య, మల్లికార్జున సాంబ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 3 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం విజయనగరం వాస్తవ్యులు జి. హేమచంద్ర కుటుంబ సభ్యులు రూ. 1,00,000/- విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను,నిత్యాన్నదానబ్రాండ్‌పత్రాన్ని అందజేశారు.


దాతకు నిత్యాన్నదాన పత్రాన్ని అందజేస్తున్న ఏఈవో.

# గోద్రెజ్ ఫ్యాక్టరీలో రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో పాల్గొన్న సీఐ, ఎస్సై.

## సిబ్బందికి 100 హెల్మెట్ల పంపిణీ.







**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 3 ద్వారకాతిరుమల.**
రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం నుండి రక్షణ లభిస్తుందని భీమడోలు సీఐ పి. కృష్ణ, ద్వారకాతిరుమల ఎస్సై టి. సుధీర్ తెలిపారు. ద్వారకా తిరుమల మండలం సిహెచ్. పోతేపల్లి గోద్రెజ్ పామాయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో సంస్థ సహకారంతో రోడ్ సేఫ్టీ 'ప్రాణ రక్షణకు హెల్మెట్ కవచం' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఫ్యాక్టరీ సిబ్బందికి 100 నాణ్యత కలిగిన హెల్మెట్లను సీఐ, ఎస్సై చేతుల మీద సిబ్బందికి పంపిణీ చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరిస్తే 80 శాతం తలగాయాల నుండి రక్షణ లభిస్తుందని సీఐ తెలిపారు. అతివేగం, మద్యం సేవించి, రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రాణాంతకమని హెచ్చరించారు. పోలీస్ భయం కాకుండా ప్రాణ రక్షణ కోసం నిబంధనలు పాటించాలని ఎస్సై టి.సుధీర్ అన్నారు.
సిబ్బంది భద్రత కోసం హెల్మెట్లు ఉచితంగా అందించిన గోద్రెజ్ యాజమాన్యాన్ని పోలీసులు అభినందించారు. ఇతర సంస్థలు సామాజిక బాధ్యతలు చేపట్టాలని పిలుపునిచ్చారు.
ఫ్యాక్టరీ నిర్వాహకులు, సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

**జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,ఏప్రిల్4**
గుడ్ ఫ్రైడే మహోత్సవం హోలీ క్రాస్ చర్చ్ ఆధ్వర్యంలో పవిత్ర శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కణితి రోడ్డు లో ఎస్ ఎఫ్ ఎస్ స్కూలు ఆవరణ నుండి పాత గాజువాక జంక్షన్ మీదగా 70వ వార్డు సర్వీస్ రోడ్ లో ఉన్న చర్చ్ వరకు యేసు క్రీస్తు వేషధారి ప్రదర్శన జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పుర ప్రజలు పాల్గొన్నారు. గుడ్ ఫ్రైడే మహోన్నత త్యాగాలను , మానవజాతికి సమ భావం సమతావాదం శాంతియుత జీవనం వైపు తన ఆచరణతో బోధనలతో నడిపిస్తున్న యేసు క్రీస్తును రోమన్ సామ్రాజ్యం నియంతృత్వం పాలకులు శిక్ష విధించి కర్కశీగా సిలువపై వేలాడదీసి, దేహానికి మేకులు దిగ్గొట్టి దారుణంగా హత్య చేసిన ఈ రోజు యేసు క్రీస్తు త్యాగానికి అమరత్వనికి చిహ్నం గా ప్రపంచ మానవాళిగా గుడ్ ఫ్రైడే ను జరుపుకుంటున్నాము అని ఫాదర్ ఆర్జీ ప్రకాష్ అన్నారు.



# రోడ్డు సమస్యపై మంత్రి మండిపల్లి తక్షణ స్పందన

## పరిష్కారానికి చర్యలు





**రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 3**
రాయచోటి టౌన్‌లోని నాలుగు కుళాయిలు వద్ద రోడ్డు సమస్యను స్థానిక మహిళలు,ప్రజలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి వివరించారు.
మంత్రి సమస్యను గమనించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు సమస్యను తక్షణమే పరిష్కరించవలసిందిగా ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పనులు చేపట్టాలని సూచించారు.
మంత్రి ఆదేశాలపై స్పందించిన అధికారులు వెంటనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని మంత్రి గారు పేర్కొన్నారు. ఆ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# కాళీయమర్దన అలంకారంలో రామచంద్రుని కరుణామృతం







**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 3:**
రెండోఅయోధ్యగా విరాజిల్లుతున్న ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన శుక్రవారం ఉదయం స్వామివారు కాళీయమర్దన అలంకారంలో భక్తులను కటాక్షించారు.
ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు జరిగిన వాహన సేవలో భజన బృందాలు భక్తిరసభరితంగా భజనలు, కోలాటాలు నిర్వహించగా, స్వామివారు పురవీధుల్లో విహరిస్తూ భక్తులను ఆనందింపజేశారు.
వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటలకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం వంటి పవిత్ర ద్రవ్యాలతో శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరాముల ఉత్సవమూర్తులకు విశేష అభిషేకం చేశారు.
రాత్రి 7 నుండి 9 గంటల వరకు స్వామివారు అశ్వవాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో ఎ. ప్రశాంతి, సూపరింటెండ్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్‌తో పాటు పలువురు అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.
ఏప్రిల్ 4న చక్రస్నానం శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు చక్రస్నానం వైభవంగా జరుగనుంది. అదే రోజు రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.
ఏప్రిల్ 5న పుష్పయాగం ఆదివారం సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు ఆలయంలో పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.

# ప్రమాదంలో గాయపడిన టిడిపి నాయకుడిని పరామర్శించి ధైర్యం చెప్పిన మంత్రి మండిపల్లి

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 3**
లక్కిరెడ్డిపల్లి మండలం కె ఎస్ ఆర్ పల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు సుధీర్ కాలు ఫ్రాక్చర్ కావడంతో రాయచోటి నాలుగు కులాల వద్ద నివాసముంటున్న ఆయనను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలి పరామర్శించారు.
ఈ సందర్భంగా మంత్రి సుధీర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అవసరమైన వైద్యశీ చేయించుకుని విశ్రాంతి తీసుకోవాలని సూచించాడు


ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం అధ్యక్షుడు యనమల మదన్మోహన్ సిద్ధక


వెంకటరామిరెడ్డి పాపయ్య తదితరులు పాల్గొన్నారు

# చిట్లూరు లో రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి మండిపల్లి






**రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 3**
రామాపురం మండలం చిట్లూరు గ్రామంలోని ముసలి రెడ్డి గారి పల్లెలో సుమారు రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించబోతున్న నూతన శ్రీ రామాలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామాల్లో ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి ద్వారా భక్తి భావం పెంపొందడమే కాకుండా సామాజిక ఐక్యత బలపడుతుందని తెలిపారు.
ఈ రామాలయం నిర్మాణం ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మికంగాఎంతోఉపయోగకరంగామారుతుందని అన్నారు.
భూమి పూజ కార్యక్రమంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల సుఖశాంతులు కోరుకున్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, టిడిపి కార్యకర్తలు, భక్తులు భారీగా పాల్గొని వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాపురం మండల తెలుగుదేశం అధ్యక్షుడు సురేందర్రెడ్డి, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు ఊరి ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రాయచోటి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ లావాదేవీలను పరిశీలించిన రామచంద్రారెడ్డి

**రాయచోటి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 3**
రాయచోటి మండల బ్యాంకు అడిట్స్ వ్యవస్థాపకులు నిమ్మనపల్లి రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించడమైనది ఆంధ్రప్రదేశ్ లోనే బ్యాంకు క్లియరన్స్ మొదటగా రాయచోటి శాఖ అధ్యక్షుడు అంకం జయచంద్రారెడ్డి చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి వ్యవస్థాపకులు నిమ్మనపల్లి రామచంద్ర రెడ్డి కి ఇవ్వడమైనది ఇలాగే ఆంధ్రప్రదేశ్ అన్ని మండల శాఖల చైర్మన్లు అధ్యక్షులు త్వరగా ఆడిట్ చేసి ఇవ్వవలసిందిగా వ్యవస్థాపకులు కోరడమైనది అధ్యక్షులు అంకం జయచంద్ర రెడ్డి తయారుచేసిన బ్యాంకు లావాదేవీల వివరాలను తయారుచేసిన విధానాన్ని వ్యవస్థాపకులు అభినందించారు ఈ


కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు అవటాల రామాంజులరెడ్డి కేంద్ర కమిటీ సభ్యులు రా టాల గోపి జిల్లా అధ్యక్షుడు యర్రపురెడ్డి బ్రహ్మానంద రెడ్డి జిల్లా నుంచి వచ్చిన ప్రతినిధులు అల్లం రెడ్డప్పరెడ్డి సుబ్బయ్య రాంప్రసాద్ ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చింతంరెడ్డి వెంకట్రామిరెడ్డి.


గౌరవ సలహాదారుడు వెంకటరమణ.
మాజీ అధ్యక్షులు గాండ్లపెంట ఖాదర్ బాషా. మానవత కుటుంబ సభ్యులు నర్రెడ్డి తులసిరెడ్డి. నరసింహరెడ్డి. శివారెడ్డి. హరినాధరెడ్డి చంగల్ రెడ్డి.పీరయ్య తిమ్మారెడ్డి పాల్గొన్నారు

# పెద్దావుటపల్లి ఆర్.సి.యం. పుణ్యక్షేత్రంలో మిన్నంటిన గుడ్ ఫ్రైడే వేడుకలు

**- భక్తిశ్రద్ధలతో సిలువ మార్గం, క్రీస్తు శ్రమల నాటక ప్రదర్శన**
**- వేల సంఖ్యలో తరలివచ్చిన క్రైస్తవ భక్తులు**

**పెద్దావుటపల్లి, ఉంగుటూరు మండలం**
**ఏప్రిల్ 03: జనసముద్రం ప్రతినిధి సురేష్**
లోకరక్షకుడైన యేసుక్రీస్తు మానవాళి పాప విముక్తి కోసం తన ప్రాణాలను బలి ఇచ్చిన పవిత్ర దినం 'గుడ్ ఫ్రైడే'ను పురస్కరించుకుని, పెద్దావుటపల్లిలోని ప్రసిద్ధ ఆర్.సి.యం. (RCM) పుణ్యక్షేత్రంలో వేడుకలు ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో వేలాది మంది విశ్వాసులు పాల్గొని క్రీస్తు సిలువ త్యాగాన్ని స్మరించుకున్నారు.
మధ్యాహ్నం గం. 1:00కు స్థానిక సెయింట్ జార్జ్ స్కూల్ నుండి భక్తిపూర్వక 'సిలువ మార్గం' ప్రారంభమైంది. యేసుప్రభువు గెత్సెమనే తోట నుండి కల్వరి గిరి వరకు పడిన బాధలను, సిలువ మోస్తూ సాగిన ప్రయాణాన్ని యూత్ సభ్యులు నాటక రూపంలో ప్రదర్శించారు. క్రీస్తు పడిన శ్రమలను ప్రతిబింబిస్తూ వారు చేసిన నటన భక్తులను కంటతడి పెట్టించింది.
అనంతరం పుణ్యక్షేత్ర ప్రాంగణంలోని కళావేదికపై



ప్రధాన సాంగ్యాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వాక్య పరిచర్య, సిలువ ఆరాధన మరియు దివ్యసత్ప్రసాద స్వీకరణ వంటి కార్యక్రమాల్లో భక్తులు భక్తి పారవశ్యంతో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రెవ. ఫాదర్ ప్రవీణ్ గోపు ఆధ్యాత్మిక సందేశాన్నిస్తూ.. క్రీస్తు సిలువ మరణం అనేది కేవలం ఒక శిక్ష కాదని, అది మానవాళిపై దేవుడు చూపిన అపరిమితమైన ప్రేమకు, విధేయతకు సారాంశమని కొనియాడారు. తోటి మనుషుల పట్ల ప్రేమ, కరుణ కలిగి ఉండటమే క్రీస్తుకు మనం ఇచ్చే






నిజమైన నివాళి అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పుణ్యక్షేత్ర రెక్టర్‌దర్ జోసెఫ్‌డుగు, ఫాదర్ అభిలాష్ గోపు, క్షేత్ర గురువులు, కన్యాస్త్రీలు మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులు ఉన్నారు. వేడుకల అనంతరం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.

# గుడ్ ఫ్రైడే



**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి ఏప్రిల్03**

క్రైస్తవ విశ్వాసులకు ప్రతి ఏటా లాగ ముస్లిం లు జామియా మసీదు కమిటీ,జమాత్ ఇస్లామీ,ఐడిటల్ యూత్ మూమెంట్ తరుపున లస్సీ పానీయాన్ని సుమారు 1500 మందికి ఎస్సై సతీష్ కుమార్ చేతుల మీదుగా అందించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై సతీష్ మాట్లాడుతూ మన దేశం భిన్నత్వంలో ఏకత్వం అని,అన్ని మతాలు చూపేది శాంతి అని అన్నారు. చింతలపూడి లో ప్రతి ఏటా ముస్లిం లు ఈ విధంగా మత సామరస్యాన్ని చూప డం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బోయగూడెం చర్చ్ ఫాదర్ మ్యాత్యు ,జామియా మసీదు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ మీర్ జాఫర్ అలీ, ఎండీ అక్బర్ అలీ,ముస్లీం ,యువత పెద్దలు పాల్గొన్నారు.

# గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేసిన పేరుపోగు జార్జి



**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, ఏప్రిల్ 3;**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

యేసు సిలువలో పలికిన మాటలు ఏడవ మాటగా తండ్రి మీ చేతికి నా ఆత్మను అప్పగిస్తున్నాను వాక్యం బోధించడం జరిగింది.

ఆయన పరిశుద్ధుడు గనుక మనం కూడా పరిశుద్ధ కలిగి ఉంటేనిత్యజీవమునకువారసులవ్వటానికి అర్హులవుతావని అన్నారు. శిలువపై ఆయన త్యాగం మానవాళి రక్షణ కొరకు మనకు పాప క్షమాపణ అనుగ్రహించాడని అన్నారు.

# కేసరపల్లి పుణ్యక్షేత్రంలో 'పవిత్ర సిలువ మార్గం

**కేసరపల్లి, ఏప్రిల్ 03 ( జనసముద్రం ప్రతినిధి సురేష్ )**





గన్నవరం మండలంలోని కేసరపల్లి పునీత అంతోని వారి పుణ్యక్షేత్రంలో పవిత్ర శుక్రవారాన్ని పురస్కరించుకొని ప్రభువు మరణ వేదనను స్మరిస్తూ 'సిలువ మార్గం' కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.

ఆధ్యాత్మికంగా సాగిన సిలువ మార్గం విచారణ కర్తలు రెవ.ఫాదర్ నూతలపాటి కిషోర్ ఆధ్వర్యంలో ఉదయం 7:00 గంటలకు ప్రారంభమైన ఈ పవిత్ర సిలువ మార్గం గ్రామ పురవీధుల గుండా సాగింది. మధ్యాహ్నం 11:30 గంటల వరకు జరిగిన ఈ ప్రదర్శనలో క్రైస్తవ సోదరులు యేసుప్రభువు మానవాళి రక్షణ కోసం పడిన శ్రమలను ధ్యానిస్తూ, ప్రార్థనలు చేశారు.

సిలువ ఆరాధన – ప్రత్యేక ప్రసంగం మధ్యాహ్నం 3:00 గంటల నుండి పుణ్యక్షేత్రంలో పవిత్ర సిలువ ఆరాధన మరియు దివ్య సత్ప్రసాద ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. ఈ వేడుకలో విజయవాడ ఆంధ్ర లయోలా కాలేజీ గురువులు రెవ.ఫాదర్ బి. బాల ముఖ్య అతిథిగా పాల్గొని దైవ సందేశాన్ని అందించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

"పవిత్ర శుక్రవారం అనేది కేవలం ఒక రోజు కాదు; అది త్యాగం, ప్రేమ మరియు బలానికి నిదర్శనం. ప్రపంచ శాంతికి క్రీస్తు చూపిన మార్గమే శరణ్యం."

ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో విచారణ గురువులు రెవ.ఫాదర్ ఎన్. కిషోర్, సంఘ పెద్దలు, యువతీ యువకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రభువు ఆశీస్సులు అందుకున్నారు.

# భక్తిశ్రద్ధలతో రాళ్లకుంట విచారణ లో గుడ్ ఫ్రైడే వేడుకలు







**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 3 ద్వారకాతిరుమల.**

సమస్త మానవాళి మానవళి పాపాలను క్షమించేందుకు యేసుక్రీస్తు చేసిన త్యాగానికి ప్రతీకగా గుడ్ ఫ్రైడే పర్వదిన వేడుకలు మండలంలోని అన్ని గ్రామాలలో భక్తిశ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు.

ఇందులో భాగంగా రాళ్లకుంట ఆర్ సి ఎం చర్చి ఫాదర్ ఇ జీవరత్నం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.సాయన్న పాలెం నుండి రాళ్లకుంట విచారణ దేవాలయం వరకు క్రైస్తవ సోదరీ,

సోదరీమణులు,శిలువను మోశారు. 40 రోజులు క్రైస్తవులు ఉపవాస దీక్షలు చేపట్టారు.యేసు మరణాన్ని గుర్తుకు చేసుకుంటూ శిలువను మోశారు.ఈ సందర్భంగా చర్చిలలోని ఫాదర్లు, పవిత్ర గ్రంథం బైబిల్ లో ఉండే వాక్య పఠనాలు వినిపించడంతోపాటు,దివ్య బలి సమర్పించటం సిలువ ముద్దు సాంగ్యం,ప్రార్థనలు చేశారు.చివరిగా యేసుక్రీస్తు సిలువలో పలికిన గురించి ఏడు మాటలు గురించి పూర్తిగా అర్థమయ్యేలా వివరించారు.ఏసుక్రీస్తు స్వరూపలపై నల్లటి వస్త్రాలను కప్పారు.తదుపరి 33 సార్లు గంటలు మోగించి ఏసుక్రీస్తు స్మరించారు.కార్యక్రమం లో గుడ్ న్యూస్ సిస్టర్స్,ఉపదేసులు,దొరసానిపాడు,వెంకటకృష్ణ పురం, కోడిగూడెం,సి హెచ్ పోతేపల్లి,మద్దులగూడెం, సాయన్న పాలెం,సంఘపెద్దలువిశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ యూనియన్ అమర్ టికేత్ అధ్యక్షులకు నియామక పత్రాలు







**మార్కాపురం ఏప్రిల్ 3 (జన సముద్రం న్యూస్)**

భారతీయ కిసాన్ యూనియన్ అమర్ టికేత్ ఆధ్వర్యంలో మార్కాపురం మరియు ప్రకాశం జిల్లాల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. జాతీయ అధ్యక్షులు, ఉత్తరప్రదేశ్ మాజీ మంత్రి చౌదరి ఫిదా హుస్సేన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించారు.

మార్కాపురం జిల్లా అధ్యక్షుడిగా డి. చంద్రశేఖర్ రెడ్డి, ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా షేక్ సుభానీకి నియామక పత్రాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ షేక్ మహబూబ్ వలి అందజేశారు.

ఈ సందర్భంగా మహబూబ్ వలి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యమని తెలిపారు. రైతులకు సేవ చేయాలనుకునే వారికి సంస్థలో అవకాశం ఉందని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ఎక్కడైనా రైతు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పోరాటానికి సిద్ధంగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

# రామాపురం మండల గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

**రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 3**

అన్నమయ్య జిల్లా: రామాపురం మండలంలోని కొన్ని గ్రామపంచాయతీల సభ్యులు మరియు సర్పంచ్‌లపదవీకాలం02-04-2026తోముగియన ్నన్న నేపథ్యంలో, ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికైన ప్రతినిధులు బాధ్యతలు స్వీకరించే వరకు గ్రామపంచాయతీల పనులు సక్రమంగా సాగేందుకు ప్రత్యేక అధికారులను నియమించింది.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1994లోని సెక్షన్ 143(3) ప్రకారం, జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ అధికారంతో ఈ నియామకాలు చేపట్టబడ్డాయి.

03-04-2026 నుండి ఈ ప్రత్యేక అధికారులు తమ బాధ్యతలు చేపట్టి, గ్రామపంచాయతీల పరిపాలన,సేవలనిర్వహణ,అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

**నియమిత ప్రత్యేక అధికారులు వివరాలు:**

ఏ. జాషువ (ఎంపీడీఓ ) చిట్లూరు, గోపగుడిపల్లె, సుద్దమల, రాచపల్లె

డి. పద్మావతి ( డిప్యూటీ.ఎంపీడీఓ ) బండపల్లె, గువ్వలచెరువు, నల్లగుట్టపల్లె

ఏ. సులోచన ( డిప్యూటీ ఎంపీడీవో- జి ఎస్ డబ్ల్యూ ఎస్ ) సరస్వతిపల్లె

ఎస్. వెంకటేశ్వర్లు (తహసీల్దార్) హసనాపురం

సి.రామకృష్ణుడు(ఎంఈఓ -1) కల్పనాయనచెరువు, కాసిరెడ్డిగారిపల్లె

పి. జయచంద్ర (ఎంఈఓ -2) కుమ్మరపల్లె, నీలకంఠ్రావుపేట

ఈ ప్రత్యేక అధికారులు తక్షణమే బాధ్యతలు స్వీకరించి, సంబంధిత అధికారులకు నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి విడుదలైన ఈ ఉత్తర్వులు అమల్లోకి వచ్చాయి.

# ఏపీ ఎన్జీ జీవోస్ పక్షాన ముఖ్యమంత్రి కి హృదయపూర్వక ధన్యవాదాలు

## --ఏపీ యన్ జిజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్

**లక్కిరెడ్డిపల్లి, ఏప్రిల్ 03 జనసముద్రం న్యూస్**



రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లకు చాలా కాలంగా పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించే దిశగా సుమారు 7059 కోట్ల రూపాయలు విడుదలకు ఆమోదం తెలిపిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి. నారా చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాము.ప్రభుత్వం నుండి డిమాండ్స్ ఒకొక్కటి సాధించడానికి కృషి చేస్తున్నా రాష్ట్ర అధ్యక్షులు అల పర్తి విద్యాసాగర్ కి , ప్రధాన కార్యదర్శి డీవీ రమణ కి ప్రత్యేక ధన్యవాదాలు. దాదాపుగా గత ప్రభుత్వం నుండి పెండింగ్లో ఉండిపోయిన 25 వేల కోట్లకు పైబడిన మొత్తాన్ని ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక,పెన్షనర్ లకు తిరిగి చెల్లింపు చేసే కార్యక్రమంలో భాగంగా ఒక విడతగా 12,000 కోట్లను మరొకసారి 1100 కోట్ల రూపాయలను విడుదల చేయడమే కాకుండా ప్రస్తుతం మరొకసారి 7500 కోట్ల బకాయిలను చెల్లించేందుకు ముందుకు రావడాన్ని ఏపీ ఎన్జీవోస్ పక్షాన హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాం. ఈ ప్రభుత్వం ఉద్యోగులతో ఒక ఫ్రెండ్లీ ప్రభుత్వంగా కొనసాగుతూ, దానిని నిజం చేస్తూ విడతలవారీగా పెండింగ్లో ఉన్నటువంటి బకాయిల మొత్తాన్ని కూడా వీలైనంత త్వరలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్నటువంటి చర్యలను అభినందిస్తూ, ఈ విధమైన సానుకూలత ఏర్పడడానికి ప్రధాన కారకులైన ఏపీ యన్ జి జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ ఏ. విద్యాసాగర్ కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులందరికీ అలాగే ఏపీ జేఏసీ కార్యవర్గానికి ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు చేసుకుంటున్నాం. రాబోయే రోజుల్లో మిగిలిన బకాయిలను కూడా కామ్రేడ్ ఏ. విద్యాసాగర్ . డివి.రమణ గార్ల నాయకత్వంలో త్వరలోనే సాధించుకోగలుగుతామన్న నమ్మకం ఉద్యోగులందరిలో బలంగా పెరిగిపోయిందని తెలియజేస్తున్నాం.

అదేవిధంగా స్థిరమైన రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయం నిర్ణయాన్ని పార్లమెంట్ ఉభయ సభలలో ఆమోదం పొందే విధంగా ముందుకు నడిపించినటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి . కేంద్ర ప్రభుత్వానికి ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్‌పక్షానహృదయపూర్వకధన్యవాదములు తెలియజేస్తున్నాము. నేటితో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థిరమైన రాజధానిగా అమరావతి నిలిచిపోతుందని భావిస్తున్నాం.స్థానికఎన్జీవో హోమ్ లో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్, లక్కిరెడ్డిపల్లి అధ్యక్షులు సి విశ్వనాథ్. కార్యదర్శి మహ్మద్ అలీ, కోశాధికారి రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

# యేసుక్రీస్తు త్యాగానికి ప్రతీక -- గుడ్ ఫ్రైడే : ఫాస్టర్ కటికల యేసుదానం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి మండలం, ఏప్రిల్ 3:**



యేసుక్రీస్తు త్యాగానికి ప్రతీకే "గుడ్ ఫ్రైడే" అని ముటుకూరు ఆంధ్ర ఇవాంజిలికల్ క్రీస్తు లూథరన్ దేవాలయం సంఘ కాపరి మరియు వెస్ట్ గుంటూరు సీనడ్ రెవరెండ్ కటికల యేసుదానం అన్నారు. ఏసుక్రీస్తు ప్రభువుల వారు "సర్వ మానవాళి పాపముల కొరకు సిలువపై మరణించిన రోజును స్మరించుకునే క్రైస్తవ విశ్వాసులకు అత్యంత పవిత్రమైన రోజు గుడ్ ఫ్రైడే" అని, ఈరోజును ప్రపంచమంతటావిశ్వాసులు చర్చీలలో ఉపవాసాలు, ప్రార్థనలు మరియు నిశ్శబ్ద ధ్యానాలతో క్రైస్తవులు భక్తిని చాటుకుంటారని, శిలువ మరణం ద్వారా సర్వ మానవాళికి పాప విమోచన,రక్షణ కలిగిందని ఫాస్టర్ కటికల యేసుదానం అన్నారు.

శుక్రవారం ముటుకూరు గ్రామంలోని ఆంధ్ర ఇవాంజిలికల్ క్రీస్తు లూథరన్ దేవాలయం నందు పాస్టర్ కటికల యేసుదానం ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ..

యేసు క్రీస్తు ప్రభువు వారు సర్వ మానవాళి పాపముల కొరకు సిలువపై ప్రాణం పెట్టడం గొప్ప విషయమని, సిలువపై మరణిస్తూ చివరిగా ఏడు మాటలు సిలువలో మాట్లాడారని ఆ మాటల్లో ఆరవ మాట పరిశుద్ధ గ్రంథం బైబిల్లో యోహాను సువార్త 19:30లో"యేసు ఆసిరకపుచ్చుకొని సమాప్తమైనదని చెప్పి తలవంచి ఆత్మను అప్పగించెను" అను మాట గురించి వివరించి, గుడ్ ఫ్రైడే ప్రాముఖ్యతను గురించి ఆయన తెలియజేశారు. వారితో పాటు ఆరు మంది ఏసుక్రీస్తు సిలువపై పలికిన ఆరు మాటలను వివరించారు. ముటుకూరు ఏ ఈ ఎల్ సి డెలిగేట్ మాచర్ల యేసయ్య, ఆల్టర్నేట్ డెలిగేట్ మాచర్ల జార్జి, ఎక్స్ సీనియర్ డెలిగేట్ మాచర్ల సామేలు,

ఎక్స్ సీనియర్ డెలిగేట్ పులిమేల వెంకయ్య, మాచర్ల గురవయ్య మాస్టర్,పులిమేల ప్రసాద్ ,చర్చి పిసిసి మెంబర్స్ పులిమేల అచ్చయ్య, మాచర్ల లూకయ్య, మాచర్ల ఆనందరావు, కుక్కమూడి యల్లమంద మాట్లాడి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ముటుకూరు జడ్పీ హైస్కూల్ ఛైర్మన్ కుక్కమూడి మరియదాసు,

కుక్కమూడి ఏసోబు, సంఘ పెద్దలు మాచర్ల మైఖేల్, మాచర్ల దేవదానం, మాచర్ల లూకయ్య, మాచర్ల పురుషోత్తం, కుక్కమూడి అశోక్, మాచర్ల అశోక్, పులిమేల మరియదాసు, కుల పెద్దలు స్త్రీల సమాజం వృద్ధులు చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు

గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రేమకు గుర్తుగా బెల్లం పానకాలు, నాన్ రొట్టెలు పంపిణీ చేశారు.

# గన్నవరంలో సి-డాక్ (C`DAC) కేంద్రం ఏర్పాటుకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముమ్మర ప్రయత్నాలు

**- గన్నవరంలోని మౌలిక సదుపాయాలు మరియు స్థలాల లభ్యతపై సి-డాక్ ప్రతినిధి బృందం సంతృప్తి**

**- విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సి డాక్ ప్రతినిధులతో 3 గంటల పాటు సుదీర్ఘంగా చర్చించిన యార్లగడ్డ**

**- త్వరలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో చర్చించి సి-డాక్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేస్తానన్న ఎమ్మెల్యే**



**గన్నవరం జన సముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గత మూడు నెలలుగా ఆయన నిరంతర కృషి చేస్తూ, సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సి-డాక్) కేంద్రాన్ని గన్నవరంలో ఏర్పాటు చేయాలనే దిశగా చర్యలను ముమ్మరం చేశారు. మూడు నెలల క్రితం సి-డాక్ బృందాన్ని స్వయంగా కలిసి గన్నవరానికి ఆహ్వానించిన ఎమ్మెల్యే, ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లతో ప్రాథమిక చర్చలు జరిపారు. ఇప్పటికే 12 రాష్ట్రాల్లో ఉన్న సి డాక్ , ఆంధ్రప్రదేశ్ లో తన 13 వ కేంద్రాన్ని గన్నవరం లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా, కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.200 కోట్ల నిధులను కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు గన్నవరానికి వచ్చిన ప్రతినిధి బృందం, స్థానికంగా అందుబాటులో ఉన్న స్థలాలు మరియు మౌలిక సదుపాయాలను పరిశీలించి, సి-డాక్ కేంద్రం ఏర్పాటుకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేసింది.

ఈ నేపథ్యంలో శుక్రవారం విజయవాడలోని ఎమ్మెల్యే కార్యాలయంలో సి-డాక్ ప్రతినిధి బృందం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును కలిసింది. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో ప్రాజెక్టు రూపకల్పనపై లోతైన చర్చలు జరిగాయి.

గన్నవరంలో హై-పెర్ఫార్మెన్స్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), సైబర్ సెక్యూరిటీ, అధునాతన ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పరిశోధనలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ కేంద్రం ద్వారా ఐటీ, డేటా సైన్స్ వంటి రంగాల్లో అత్యున్నత స్థాయి అవకాశాలు కల్పించడంతో పాటు, స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలతో భాగస్వామ్యం కుదుర్చుకుని ఏఐ, విఎల్ఎస్ఐ వంటి విభాగాల్లో శిక్షణ అందించాలని ఎమ్మెల్యే ప్రతిపాదించారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా లక్ష్యాలకు అనుగుణంగా గన్నవరాన్ని అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తన పూర్తి మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే వెంకట్రావు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లతో మరోసారి చర్చించి, సి-డాక్ ఏర్పాటు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తానని తెలిపారు.

# నేటి నుండి మండలంలో ప్రత్యేక అధికారుల పాలన

**తూర్పుగోదావరి/సీతానగరం/ ఏప్రియల్ 03/ జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలంలోని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం చేస్తూ తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ వివరాలను జిల్లా పంచాయతీ అధికారి వి. శాంతమణి వెల్లడించారు. ఇటీవల కాలంలో పంచాయతీ ప్రెసిడెంట్ ల పదవీకాలం పూర్తయిన విషయం మనకు తెలిసినదే. సీతానగరం మండలం గ్రామ ప్రత్యేక అధికారులుగా కూనవరం, రఘుదేవపురం, ములకల్లంక గ్రామాలకు ఎంపీడీవో ఎం. భారతిను, చినకొండెపూడి, ముగ్గళ్ళ, వెదుళ్ళపల్లి, సీతానగరం, సింగవరం గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో కె.వి.ఎస్.ఎస్.ఎస్ మూర్తిను, ఇనుగంటివారిపేట, జాలిమూడి, బొబ్బిల్లంక గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో ఎం.వి.రెడ్డిను, నాగంపల్లి, పురుషోత్తపట్నం, వంగలపూడి గ్రామాలకు ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ ను, చీపురుపల్లి, రాపాక గ్రామాలకు డిప్యూటీ ఎమ్మార్వో ఎం. సునీతను, ఉండేశ్వరపురం, మునికూడలి గ్రామాలకు ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ వి.ఎస్.ఎస్ ప్రకాష్ ను, కాటవరం, మిర్తిపాడు, నల్గొండ గ్రామాలకు మండల వ్యవసాయ అధికారి గౌరీ దేవిని నియమించినట్లు తెలిపారు. నియమితులైన అధికారులందరూ తక్షణమే బాధ్యతలు స్వీకరించి, ఆయా పంచాయతీల పాలనా వ్యవహారాలను పర్యవేక్షించాలని జిల్లా యంత్రాంగం ఆదేశించడమైనది.